కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :12 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం ఏప్రిల్ 25, 2025, పేజీలు -12, వెల -5/-

%Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వానికి మద్దతు




☛ప్రధాన ప్రతిపక్ష ఎంపి రాహుల్ గాంధీ ☛భద్రతా, నిఘా వైఫల్యాలు నిజమే ☛పహల్గామ్ దాడిపై అమిత్ షా అంగీకారం ☛కీలకమైన అఖిలపక్ష షమావేశం ఏర్పాటు ☛భేటీకి ప్రధాని రాకపోవడంపై విపక్షం నిరసన ☛ఘటన వివరాలపై ఐబి చీఫ్ వీడియో వివరణ ☛నేడు అనంత్ నాగ్‌లో రాహుల్ గాంధీ పర్యటన

**న్యూఢిల్లీ,24(తెలుగు వెలుగు):**పహల్గామ్ ఉగ్రదాడులు జరగడానికి భద్రతా వైఫల్యాలే ప్రధాన కారణం అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంగీకరించారు. దాడుల విషయంలో భద్రతా బలగాలు నిర్లిప్తత , ఇంటలిజెన్స వర్గాల పర్యవేక్షణా లోపాలు ఉన్నాయనే వాదనల నేపథ్యంలోనే గురువారం ఇకకడ అఖిలపక్ష భేటీ జరిగింది. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి టెర్రర్ క్యాంప్‌లను ఏరివేయాలని సమావేశంలో పార్టీలకు అతీతంగా నేతలు అంతా పిలుపు నిచ్చారు. నిర్ణయా త్మక చర్యలు తప్పనిసరి, ఉదాసీనత పనికిరాదని వివరించారు. ప్రస్తుత పరిస్థితిని సమీక్షించు కునేందుకు, తదుపరి చర్యల ఖరారుకు అఖిల పక్ష సమావేశాన్నిరహస్యంగా నిర్వహించారు. లోపాలు జరిగినందునే ఇప్పుడు మనం అంతా కలిసి కూర్చుని పరిస్థితిని సమీక్షించుకుంటున్నామని , అంతా సవ్యంగా ఉంటే ఇక ఇటువంటి భేటీల అవసరం ఏముంటుందని విపక్షాలపై ఆయన సున్నితంగా విమర్శలకు దిగారు.ఎంత జాగ్రత్తగా వ్యవహరించినా ఎప్పుడో ఒక్కసారి , ఏదో ఓ చోట అవాంఛనీయ ఘటనలు జరుగుతాయి. పహల్గామ్ తరహా దాడికి తావుండదని భావిస్తూ వచ్చి ఉంటామని, అదును చూసుకుని ఉగ్రవాదులు రెచ్చిపోయ్యారని ఆయన తెలిపారు. ప్రభుత్వ వివరణ తరువాత ప్రతిపక్షాలు ప్రభుత్వానికి తామంతా తోడుగా వివరాలు 2లో

## ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

- వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం
- కలలో కూడా ఊహించని విధంగా శిక్ష వేస్తాం
- వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ ఘాటు హెచ్చరిక



**పట్నా,ఏప్రిల్24(తెలుగు వెలుగు):** ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం వివరాలు 2లో

## పదేళ్ల బిఆర్‌ఎస్ పాలన స్వర్ణయుగం

☛గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేసాం

☛ఉద్యమ కలను సాకారం చేసిన కెసిఆర్

☛ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,24(తెలుగు వెలుగు):** తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ వివరాలు 2లో



## ములుగు కర్రెగుట్టల్లో ఎన్‌కౌంటర్

### - ఐదుగురు మావోయిస్టుల మృతి

**ములుగు,ఏప్రిల్24(తెలుగు వెలుగు):** ములుగు జిల్లాలోని తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భీమారంపాడు సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన భీకర పోరు ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాతో పాటు దాదాపు 2500 మంది మావోయిస్టులు భీమారంపాడు సమీపంలోని కర్రగుట్టలో వివరాలు 2లో



## నేటి నుంచి భారత్ సమ్మిట్

ఘనంగా నిర్వహిస్తామన్న భట్టి

## ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ హైకమిషన్‌లో సంబరాలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్24(తెలుగు వెలుగు):** ఏప్రిల్ 22వ తేదీన పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి ప్రతీ భారతీయుడి మనస్సును కలచివేసింది. ఈ దాడిని ఖండిస్తూ.. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దాడికి దేశమంత కన్నీటిపర్యంతమవుతుంటే.. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ అధికారులు సంబురాలు చేసుకున్నట్లు వివరాలు 2లో



## ఉగ్రదాడి మృతులకు సిఎం రేవంత్ రెడ్డి నివాళి..

**హైదరాబాద్,24(తెలుగు వెలుగు):** పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతి కోసం బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో గురువారం సిఎం, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎంపిలు రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ ఉగ్రదాడిలో 28 పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.కాగా, జపాన్ పర్యటన ముగించుకుని నిన్న సిఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ చేరుకున్న సిఎం రేవంత్ కు పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

## బిఆర్‌ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

☛భూభారతితో పారదర్శక విధానం

☛దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం

☛అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం



**సిద్దిపేట,ఏప్రిల్24(తెలుగు వెలుగు):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా వివరాలు 2లో

## గోదావరి -బనకచర్లను ఆపండి

☛నదీ యాజమాన్య బోర్డులకు ఇఎన్‌సి లేఖ




**హైదరాబాద్,ఏప్రిల్24(తెలుగు వెలుగు):** గోదా వరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ లేఖ రాసింది. గోదావరి - బనక చర్ల లింక్ విషయంలో ఏపీ ముందు కెళ్లకుండా చూడాలని లేఖలో పేర్కొంది. ఎలాంటి అనుమతుల్లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని గతంలో తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలిపామని ఈఎన్సీ వెల్లడించింది. పనులు విభజన చట్టం, -ట్రైబ్యునల్ అవార్డులకు విరుద్ధమని... తెలంగాణకు నష్టం జరుగుతుందన్న ఈఎన్సీ తెలిపింది. ఈ నెల ఏడో తేదీన జరిగిన జీఆర్ఎంబీ సమావేశంలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించామంది. ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆ రోజు జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారని తెలిపింది. కానీ, మరుసటి రోజే గోదావరి - బనకచర్ల లింక్ కోసం ఏపీ ప్రభుత్వం వివరాలు 2లో

## 14 మంది మావోయిస్టుల లొంగుబాటు

**వరంగల్,ఏప్రిల్24(తెలుగు వెలుగు):** ఓవైపు నక్స్ల్ ఏరివేత కార్యక్రమంముమ్మరంగా సాగుతున్న వేళ..కొందరు లొంగుబాట పట్టారు. వరంగల్‌లో 14 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిని ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఒక్కో మావోయిస్టుకు రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ..రెండు నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది 250 మంది సరెండర్ అయ్యారు. నేడు 14 మంది లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ- సభ్యులు ఉన్నారు. తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25వేలు అందజేశాం. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే మా ఉద్దేశం. ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయినా సహకారం అందిస్తాం. జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

## ములుగు కర్రగుట్టల్లో ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నట్లు నిఘావర్గాలకు ఇటీవల సమాచారం అందింది. దీంతో కర్రగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు రెండు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. అటవీ ప్రాంతం మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయడంతో పాటు హెలికాప్టర్లతోనూ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే తారసపడ్డ మావోయిస్టులపై కాల్పులు జరిపి ఐదుగుర్ని హతమార్చారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ నేపథ్యంలో భీమారంపాడు గ్రామస్తులు ఎవరూ కూడా బయటకు రావద్దని భద్రతా బలగాలు హెచ్చరికలు జారీ చేశాయి. కాగా, ఈ ఆపరేషన్ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేటి నుంచి భారత్ సమ్మిట్

- ఘనంగా నిర్వహిస్తామన్న భట్టి



**హైదరాబాద్,ఏప్రిల్24(తెలుగు వెలుగు):** భాగ్యనగరంలో భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. నేటి నుంచి జరిగే ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానిస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టు-బడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు- చెప్పారు. ఈ సమ్మిట్‌లో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తాం. ఇందిరా మహిళా శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతాం. ఎకనమిక్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్, యూత్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తాం అని మంత్రి తెలిపారు.

## ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ హైకమిషన్‌లో సంబరాలు


(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. అందుకు ఆధారాలు కూడా ఉన్నాయి. తాజాగా ఆ కార్యాలయంలోకి ఓ వ్యక్తి కేకు తీసుకువెళ్లాడు. మీడియా ప్రతినిధులు ఆ కేకు ఎందుకని ప్రశ్నించగా.. అతను సమాధానం చెప్పకుండా తప్పించుకొని లోపలికి వెళ్లాడు. దీంతో పాక్ అధికారులు ఉగ్రదాడిని సెలబ్రేట్ చేసుకున్నట్లే తెలుస్తోంది. దీనిపై తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ హై కమిషన్ ఎదుట పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు

## గోదావరి -బనకచర్లను ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఈఎన్సీ పేర్కొంది. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించి ఏపీని నిలువరించాలి. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతల పథకాలపై ఇందుకు సంబంధించిన ఎలాంటి టెండర్ల ప్రక్రియ చేపట్టవద్దు. కృష్ణా జలాలకు సంబంధించి -ట్రైబ్యునల్ లో వాదనలు జరుగుతుండగా... జలాల మళ్లింపు కోసం ఉత్తర్వులు ఇవ్వరాదు. ఏపీ జారీ చేసిన జలహారతి కార్పొరేషన్ ఉత్తర్వులను నిలిపివేసేలా చూడాలని తెలంగాణ ఈఎన్సీ లేఖలో స్పష్టం చేసింది.




## ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వానికి మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితిని సమావేశానికి వచ్చిన వివిధ పార్టీల నేతలు అడిగి తెలుసుకున్నారు. ఉగ్రవాద చర్యలకు గట్టి జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ దిశలో తామంతా ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తామని సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ చెప్పారు. ప్రతిపక్షాలన్నీ కూడా పహల్గామ్ దాడులను ఖండిస్తున్నాయి. దాడులకు కారకులు అయిన వారిని గుర్తించడం,తెరెనుకున్న శక్తులను కనగొని చర్యలు తీసుకోవడం అత్యవసరం అన్నారు.చిరకాలంగా చితికిపోతున్న కశ్మీర్ పట్ల దేశం యావత్తూ ఆవేదన చెందుతోంది. ప్రత్యేకించి ఇక్కడ శాంతియుత వాతావరణం నెలకొనేలా చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావల్సి ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వ చర్యలకు తమ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ శుక్రవారం అనంత్‌నాగ్‌లో పర్యటిస్తారని పార్టీ అధ్యక్షులు ఖర్గే ఆ తరువాత మీడియాకు తెలిపారు. ఉగ్రవాదంపై తీవ్రస్థాయి పోరు తప్పదు. ఈ దిశలో దేశం అంతా కలిసికట్టుగా వ్యవహరించాల్సి ఉందని టిఎంసి ఎంపి సుదీప్ బందోపాధ్యాయ చెప్పారు. ప్రస్తుత పరిస్థితి గురించి ఈ సమావేశంలోనే ఇంటలిజెన్స్ బ్యూరో సీనియర్ అధికారులు, ప్రభుత్వ తరఫు ప్రతినిధులు ఎంపిలకు వివరించారు. భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ తెలిపారు.గురువారం జరిగిన అఖిలపక్ష భేటీకి ఖర్గే , టిఎంసి ఎంపీలు, నేతలు తరలివచ్చారు. ఉగ్రవాదం అణచివేతకు అన్ని చర్యలు తీసుకుంటుందని , ప్రతిపక్షాలకు ప్రభుత్వం తరఫున రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అయితే ఎటువంటి చర్యలకు దిగుతామనేది, ఎప్పుడు? ఎక్కడా అనేది వివరించలేదు. ప్రతిపక్షం కూడా ఈ విషయంలో వివరాలకు పట్టుబట్టలేదని వెల్లడైంది. ఇప్పటి సమావేశంలో అంతా కలిసి సానుకూల నిర్ణయానికి వచ్చామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ విలేకరులకు తెలిపారు.**ప్రధాని రాలేదెందుకు : ప్రశ్నించిన ఆప్ ఎంపి సంజయ్ సింగ్...** కీలక అఖిలపక్ష సమావేశానికి ప్రధాని మోడీ ఎందుకు రాలేదని ఆప్ ఎంపి సంజయ్ సింగ్ ప్రశ్నించారు. ఆయన వాదనను కాంగ్రెస్ నేత ఖర్గే సమర్థించారు. ఎందుకు రాలేదనే విషయంపై అధికారిక వివరణ అవసరం అన్నారు. ఇకపై ప్రధాని నాయకత్వంలో అఖిలపక్షం జరగాల్సి ఉందని సంజయ్ సింగ్ తెలిపారు. సమావేశానికి ముందు ఎంపిలు , నేతలు అంతా లేచి నిలబడి పహల్గామ్ మృతుల సంతాపసూచకరంగా ఓ నిమిషం నివాళి అర్పించారు. సమావేశానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా వచ్చారు. సమావేశానికి ముందు రాజ్‌నాథ్ సింగ్ ఈ దాడులు, ఇప్పటి సమావేశం అవసరం గురించి వివరించారు. తరువాత ఇంటలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ దెకా 20 నిమిషాల నిడివి ఉండే వీడియో ద్వారా ఉగ్రవాద దాడి వివరాలను ప్రతిపక్ష నేతలకు చూపించారు. తరువాత పలువురు నేతల ప్రశ్నలకు ఆయన హెూం మంత్రి అమిత్ షా నుంచి వివరణల నడుమ సమాధానాలు ఇచ్చారని వెల్లడైంది.

## ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చెల్లిచుకోక తప్పదన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ- పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు- దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు- ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు-న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు-గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ-ఆర్ నేటి దుస్థితిని వివరించారు.చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)




పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాల కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

## ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులరిస్టులు మాట్లాడరేం

- రాహుల్ విదేశాలకు వెళ్లినప్పడల్లా ఏదో అలజడి
- మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శలు



**సిద్దిపేట,ఏప్రిల్24(తెలుగు వెలుగు):** జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. ఈ సందర్భంగా అమరులకు సంతాపం తెలిపారు. పహల్‌గామ్‌లో తీవ్ర వాదుల చర్య దుర్మార్గమైనదని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అన్యపుణ్యం తెలవని 27మంది పర్యాటకులను ఉద్రవాదులు దుర్మార్గంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా దేశంలో అలజడులు జరుగుతున్నాయని ఆరోపించారు. జమ్మూ కశ్మీర్‌లో తెలంగాణకి చెందిన 150మంది పర్యాటకులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదని.. వారికి దేశం పట్ల ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. తమిళనాడు సిఎం స్టాలిన్, కమలహాసన్, ప్రకాశ్‌రాజ్ ఎందుకు జమ్మూ కశ్మీర్ ఘటనపై నోరు మెదపడం లేదని.. ఈ దేశంపై మీకు ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. టెర్రరిస్ట్ సంస్థలపై మోదీ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటు-ందని అన్నారు. రాబర్ట్ వాద్రా బీజేపీపై బురదజల్లటం మానుకోవాలని.. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ నిర్ణయాల వల్ల హైదరాబాద్‌లో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఒవైసీ పేద ముస్లింల కోసం ఆలోచించడం లేదని చెప్పారు. డెవలప్‌మెంట్‌కి ముస్లింలను దూరంగా ఉంచేది ఏంఐఎం పార్టీ అని విమర్శించారు. గత రెండు రోజులుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో జరుగుతున్న సంఘటనలు బాధాకరమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఒక వర్గానికి చెందిన కొంతమంది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మదర్సాల గురించి రేవంత్ ప్రభుత్వం ఆలోచించాలని చెప్పారు. తెలంగాణను ఇస్లామిక్ అడ్డాగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హిందూ ధర్మం పరమత సహనాన్ని పాటించమని చెబుతోందని అన్నారు. హిందూ దేవాలయాల మీద దాడులు చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో ప్రస్తుతం లేరని అన్నారు. మతం పేరిట జరిగిన దాడులను హిందువులు ఖండించాలని.. ఆలోచించాలని చెప్పారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మదర్సాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం, 25 ఏప్రిల్ 2025


# సీనియర్ సివిల్ జడ్జిగా స్వాతి రెడ్డి బాధ్యతలు

**- షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డికి స్వాగతం పలికిన బార్ అసోసియేషన్**



**షాద్ నగర్:** షాద్ నగర్ సీనియర్ సివిల్ కోర్టులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి. గురువారం షాద్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తి స్వాతి రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందనీ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు తెలిపారు. ప్రెసిడెంట్ గా వేణుగోపాల్ నర్స, వైస్ ప్రెసిడెంట్ చిపిరి చంద్ర శేఖర్ యాదవ్, జనరల్ సెక్రటరీ గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ అంతరం నర్సింలు,లైబ్రేరియన్ సెక్రటరీ బొమ్మగాల రమేష్ గారు, కోశాధికారి లింగం గౌడ్, సెక్రటరీ జయమ్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ రహీమ్ ఉద్దీన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ 1.పబ్బే శ్రీశైలం, రెవెల్లి విజయ్ కుమార్ గౌడ్,విజయ్ భాస్కర్, బేరీ శ్రీనివాస్, పత్లవత్ రూప సింగ్ పాల్గొన్నారు

## కేజీబీవి జూనియర్ కళాశాల, పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం




**ఏర్గట్ల, ఏప్రిల్ 24(తెలుగు వెలుగు):** మండల కేంద్రం ఏర్గట్ల లోని కేజీబీవి పాఠశాలలో నూతనంగా జూనియర్ కళాశాల తరగతులు ప్రారంభం కానున్నట్లు కేజీబీవి ఎస్ వో సుంకరి సంధ్యా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025-26సంవత్సరం నికి ఎంపీసి, బైపిసి గ్రూప్ ల తరగతులు ప్రారంభం కానున్నాట్లు, పదవ తరగతి లో పాసైనా బాలికలు మెమోతో పాటు అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రములు, ఒక సెట్టు జిరాక్స్ లతో అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. అంతే గాకుండా ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతుల్లో మిగిలి ఉన్న సిట్ల కోసం బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# ఉగ్రవాదం నశించాలి

**- షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్**

**-పట్టణ చౌరస్తాలో కొవ్వత్తి ర్యాలీ**





**షాద్ నగర్ :** జమ్ముకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ఉగ్రవాదులు నరమేదానికి పాల్పడి 26 మంది పర్యాటకులను హతమార్చిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడిని నిరసిస్తూ గురువారం షాద్ నగర్ పట్టణంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. రాజు గౌడ్, ఉపాధ్యక్షులు కబీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. షాద్ నగర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజు గౌడ్ ఉపాధ్యక్షులు ఎండి కబీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మంచిరేవుల అశోక్, సభ్యులు ప్రభాకర్ చారి దయానంద్ గౌడ్ షాన్వాస్ బౌరయ్య శివాజీ సందీప్ జాదవ్ పవన్ జగన్ నాయక్ లక్ష్మణ్ నాయక్ గిరిబాబు శంకర్ గౌడ్ శ్రీనివాసచారి రోమియో రమేష్ నరేందర్ శ్రీశైలం మాధవరావు రమేష్ కాలేజ్ ఖాన్ ఆంజనేయులు గౌడ్ దాస రమేష్ నవీన్ గౌడ్ దండు రాము సభ్యుల రమేష్ సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.





**జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్ర,సంగారెడ్డి గారి ఆదేశాల మేరకు తేదీ:- 23/04/2025 బుధవారం రోజున డిస్ట్రిక్ట్ టాస్కోర్స్ సిబ్బంది నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించి అక్రమంగా ఎండు గంజాయి సరఫరా చేస్తున్న అబ్బెంద శివారు కింది తండా కి చెందిన నేనావత్ సంతోష్ ను అదుపు లోకి తీసుకుని, అతని వద్ద నుండి (800) గ్రాముల ఎండు గంజాయిని, (2) మొబైల్ ఫోన్లను, ఒక బజాజ్ పల్సర్ ను స్వాధీనపరచుకుని నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేషన్ కి తరలించారు . మరో కేసులో అక్రమంగా గంజాయి పంటను సాగు చేస్తున్న అబ్బెంద శివారు కింది తండా కు చెందిన కడావత్ చందర్ వ్యవసాయ భూమిలో ఉన్న (5) గంజాయి చెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఆ వ్యక్తి పరారిలో ఉన్నాడని త్వరలో పట్టుకుంటామని తెలిపారు.ఇట్టి దాడులలో డిస్ట్రిక్ టాస్క్ ఫోర్స్ టీం సీఐ దుబ్బాక శంకర్.... ఎస్సైలు అనుదీప్ , హనుమంతు మరియు కానిస్టేబుళ్ల అంజిరెడ్డి, అరుణ జ్యోతి, రాజేష్ పాల్గొన్నారు.**

# ఆడపిల్లల చదువు ఆవనికి వెలుగు

**● షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ● ఇంద్రార్చితను సన్మానించిన బిఆర్ఎస్ శ్రేణులు ● ఇంద్రార్చిత తల్లిదండ్రులు తదితర కుటుంబ సభ్యులను అభినందించిన అంజయ్య యాదవ్**



**షాద్ నగర్ :** ఆడపిల్ల చదువు ఆవనికి వెలుగు లాంటిదని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణానికి చెందిన పదుకొనే రాఘవేంధర్ రావు, మమత దంపతుల కుమార్తె ఇంద్రార్చితను మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కె నరేందర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం ఎస్ నటరాజన్, మాజీ కౌన్సిలర్లు, ఇతర నాయకులు కలిసి ఇంద్రార్చితను ఘనంగా సన్మానించి అభినందించారు. కష్టపడి చదువుకొని యుపిఎస్సిలో 739 వ ర్యాంకును సాధించి ఈ ప్రాంతానికి ఒక మంచి గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు. కృషి పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఇంద్రార్చిత నిరూపించారని పేర్కొన్నారు. తల్లిదండ్రుల శ్రమ వృధా కాకుండా పిల్లలు గొప్ప విద్యాధికులైతే కుటుంబానికి ఈ సమాజానికి తద్వారా దేశానికి ఈ ప్రపంచానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మంచి ఉన్నత హోదాలో వచ్చాక సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు విద్య ఆవశ్యకత గురించి పదిమందికి తెలపాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యుగంధర్, మురళీధర్ రెడ్డి నక్కల వెంకటేష్ గౌడ్ నందకిషోర్ పిల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# పరిగి రోడ్‌లో అంబలి కేంద్రం చలివేంద్రం ఏర్పాటు

**● మంగ అశోక్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్ ● వేసవి కాలంలో దాతలు ముందుకు వచ్చి మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలి ● అంబలి కేంద్రం ఏర్పాటు చేసిన మంగ అశోక్ ముదిరాజ్‌ను అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**షాద్ నగర్:** వేసవికాలం అన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంగ అశోక్ ముదిరాజ్ పట్టణంలోని పరిగి రోడ్ లో అంబలి కేంద్రాన్ని మరియు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించడం జరిగింది. ఈ అంబలి కేంద్రం ఏర్పాటులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎండలు మండుతున్నాయి సాధారణ ఉష్ణోగ్రతల కన్నా రెండు మూడు డిగ్రీలు ఎక్కువ నమోదు అవుతున్నాయి. దీనికి తోడు వడగల్పులు వివిధ పనులపై గ్రామాల నుండి పట్టణాలకు వచ్చే ప్రజలు సేద తీరాలంటే శీతల పానీయాలు లేదా జ్యూస్ లో తాగుతూ ఉంటారు కానీ చాలామంది ఆర్థిక స్తోమత లేనివారు ఈ అంబలి కేంద్రాలను చ ఆశ్రయిస్తుంటారు. అలాంటివారు ఈ అంబలి తాగి ఉపశమనం పొందుతూ ఉంటారు. ఈ వేసవికాలం ఎక్కువ ఉన్న నేపథ్యంలో అంబలి తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రతలో చాలావరకు కంట్రోల్ లో ఉంటాయి ముఖ్యంగా రాగులు చల్లదనాన్ని ఇస్తాయి కాబట్టి ఇప్పటికి గ్రామాల్లో చాలామంది ఈ అంబలి సాగుతూ వేసవి కాలం నుండి ఆరోగ్యాలను కాపాడుకుంటూ ఉంటారు. ఇది శరీరానికి ఒక ఔషధంగా పనిచేస్తుందన్న విషయం మనందరికీ తెలుసు ఇలాంటి మంచి పనులకు కార్యకర్తలు ముందుకు వచ్చి పట్టణంలోని ప్రతి సెంటర్లో ఏర్పాటు చేయాలని కోరారు.చాలామంది అహుత్సాహికులు నలుగురికి మంచి చేయాలన్న ఉద్దేశంతో ఈ అంబలి కేంద్రాలు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ ఎండాకాలం ఇంకా రెండు నెలలు ఉంటుంది కాబట్టి ఈ కేంద్రాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది ఇలాంటి మంచి కార్యక్రమానికి ఇంకా దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇంతటి చక్కటి కార్యక్రమానికి ముందుకు వచ్చి ఏర్పాటుచేసిన మంగ అశోక్ ముదిరాజ్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొంకల చెన్నయ్య ముదిరాజ్, బాబర్ ఖాన్, డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, ఇబ్రహీం, రఘు, అగనూరు బసవేశ్వర్, మంగ మధు ముదిరాజ్, ఖదీర్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంద్రార్చితను అభినందించిన మిత్రబృందం

**● యుపిఎస్సి ఫలితాల్లో షాద్ నగర్ పట్టణానికి చెందిన ఇంద్రార్చితను**



**షాద్ నగర్ :**స్థానిక మిత్రబృందం సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. యూపీఎస్సీ లో 739వ ర్యాంకు సాధించి షాద్ నగర్ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన ఇంద్రార్చితను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఎంతో కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకోవడం అందరికీ ఆదర్శమని తెలిపారు. ఆడపిల్లల చదువులు ఎంత ప్రాముఖ్యమో ఇంద్రార్చితను చూస్తే అర్థమవుతుందని పిల్లలను కచ్చితంగా ఉన్నత చదువులు చదివించి వారు లక్ష్యాన్ని చేరుకునేలా తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు. ఇంద్రార్చిత తండ్రి రాఘవేంద్రరావు అదేవిధంగా ఆయన సోదరుడు నరసింహ తమకు ఎంతో పరిచయమని వారి కుటుంబ సభ్యుల్లో ఇంద్రార్చిత ఈ ఘనత సాధించడం పట్ల తాము కూడా ఎంతో గర్వంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి కాలనీవాసులు సీనియర్ జర్నలిస్టు లక్కాకుల రమేష్ కుమార్ హరిబాబు ఎద్మా రఘుమారెడ్డి టాప్స్ అండ్ వెంకటేష్ ఇంజమూరి గోపాల్, దండు మోహన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు..

# నీ విజయం యువతకు ఆదర్శం

**● యుపిఎస్సి ర్యాంకర్ ఇంద్రార్చితను సన్మానించిన జర్నలిస్టులు**





**షాద్ నగర్ :**ఎంతో కష్టపడి చదివి యుపిఎస్సి ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచిన ఇంద్రార్చిత నేటి యువతారానికి ఆదర్శమని సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కెపి) అభిప్రాయ పడ్డారు. ఇటీవల వెల్లడైన యుపిఎస్సి ఫలితాల్లో షాద్ నగర్ టీచర్స్ కాలనీకి చెందిన రాఘవేందర్ రావు మమత దంపతుల కుమార్తె ఇంద్రార్చితను 739 ర్యాంకు సాధించడంతో గురువారం జర్నలిస్టులు ఖాజా పాషా, రాఘవేందర్ గౌడ్, జాకీర్ , రాకేష్, నరసింహ రెడ్డిలు ఆమెను కలసి సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఖాజపాష కెపి మాట్లాడుతూ సివిల్స్ లక్ష్యంగా పట్టుదలతో ప్రదార్చిత అనుకున్న టార్గెట్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. షాద్ నగర్ కు చెందిన ఇంద్రార్చితను సివిల్స్ లో ప్రతిభ చూపడంతో ఆమె తల్లి తండ్రి తో పాటు షాద్ నగర్ ప్రాంతం పేరు నిలబెట్టిందన్నారు. నేటి యువత ఇంద్రార్చితను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్ ను బంగారుమయం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.

# విద్యా వ్యవస్థను గాలికి వదిలేశారు

**● ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్**

**● షాద్ నగర్‌లో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా 26వ మహాసభలు**

**● మహాసభల సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక**

**● తెలంగాణ రాష్ట్రంలో ఆయా ప్రభుత్వాలు విద్యావ్యవస్థను గాలికి వదిలేశాయని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ ఆరోపించారు.**

**షాద్ నగర్:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రంగారెడ్డి జిల్లా 26వ మహాసభలు షాద్ నగర్ లోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ మహాసభలకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ హాజరై మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970 లో కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో డిసెంబర్ 30 , 31 తేదీల్లో స్వాతంత్రం ప్రజాస్వామ్యం అనే లక్ష్యం పెట్టుకొని అధ్యయనం పోరాటం చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు... అనే నినాదాలు తీసుకొని ముందుకు సాగుతుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అనేక విద్యార్థి సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు . విద్యార్థులకు స్కాలర్షిప్లో ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు ఈ రాష్ట్ర ప్రభుత్వాలు గురిచేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో కనిపిస్తుంది. కార్పొరేట్ నారాయణ శ్రీ చైతన్య విద్యాసంస్థలు తల్లిదండ్రుల దగ్గర కోట్ల రూపాయలు ఫీజుల రూపంలో దండకున్నటువంటి పరిస్థితి ఉంది కానీ ప్రభుత్వం ఈ కార్పొరేట్ విద్యా సంస్థల పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అలాగే ప్రభుత్వ విద్యా సంస్థలు నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఆమనగల్ కేంద్రంలో నేటికీ ప్రభుత్వ కళాశాల అసంపూర్తిగా ఉండే చెట్ల కింద ఆరుబయట చదువుకున్నటువంటి పరిస్థితి ఉంధని, ఏదైతే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం రాష్ట్ర ప్రభుత్వం చేస్తా ఉంది విద్యారంగం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర బడ్జెట్లో 30% నిధుల కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్తే కానీ ప్రభుత్వాలు విద్యారంగానికి నిధులు కేటాయించకుండా నెరవేరియం చేస్తున్న పరిస్థితి ఉంది. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగే జరుగుతుంది కాబట్టి ఈ ఒక నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందన్నారు. ఈ సందర్భంగా 21 మందితోని నూతన జిల్లా కమిటీ 9 మందితో కార్యదర్శి వర్గం ఎన్ను కొన్నారు. ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కేవై ప్రణయ్, బి శంకర్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మస్కు చరణ్ , వడ్ల శ్రీకాంత్ , గుండె శివ, ఏర్పుల తరంగ్, సహాయ కార్యదర్శిగా అరుణ్, మద్దెల శ్రీకాంత్ , మీసాల స్టాలిన్ జిల్లా కమిటీ సభ్యులుగా బి. వంశీ , శ్రీనివాస్, విప్లవ కుమార్, తనీష్, ప్రణవ్, శివ, తరుణ్, రాము, చరణ్ తదితరులు ఎంపికయ్యారని తెలిపారు.



## వారి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నీటి సమస్య నెరవేర్చిన ప్రభుత్వ విప్



**గొల్లపల్లి తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా:** గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ పిడి గ్రామానికీ ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆడ్లూరు లక్ష్మణ్ కుమార్ తిరుమలాపూర్ పిడి రైతు పరస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్ లో బోర్‌వెల్ ఏర్పాటు చేయడనికి బోర్‌వెల్ మెషిన్ పంపడం జరిగి ంది. కాగా సంగం అధ్యక్షులు గాదె హన్మండ్లు,డైరెక్టర్లు మరియు గ్రామ రైతులు సంతోషాన్ని వ్యక్తం చెస్తు విప్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బోర్‌వెల్ వేయడం లో తోడ్పడ్డ గొల్లపల్లి మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ నిశాంత్ రెడ్డి మరియు స్థానిక నాయకులు ఐన ఎన్.రాజ్‌కుమార్ ఒల్లాల తిరుపతి,ఓగులపురం లచ్చయ్య,షేక్.గంగామియాసంగంతరపునకృతజ్ఞతలు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు

**మహాముత్తారం :** మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నవరాం నాయక్ కూతురు రక్షిత రవికుమార్ గార్ల వివాహ వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శ్రీనుబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవల్లి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంట దేవేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు శారద దుర్గయ్య, మడిపల్లి సమ్మయ్య, రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, మండల మహిళా అధ్యక్షురాలు డి.సుజాత మాజీ ఎంపీటీసీ సభ్యులు వావిళ్ళ పాపన్న,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాకు రాష్ట్ర పరిశీలకులుగా ఎండీ అవేజ్

**కోరుట్ల ఏప్రిల్ 24:** మెట్ పల్లి పట్టణానికి చెందిన కాం గ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు ఎండి.అవేజ్ ను నిర్మల్ జిల్లా కు రా ష్ట్ర పరిశీలకులుగా నియమిస్తూ ఏ ఐసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పా ర్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ పిసి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కు మార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశా రు ఈ సందర్భంగా ఎండి.అవేజ్ మాట్లాడుతూ పార్టీకి విద్యార్థి దశ నుండి చేసిన సేవలను గుర్తించి పా ర్టీ ఇచ్చిన గొప్ప బాధ్యతను స్వీక రిస్తూ జిల్లాలో అందర్నీ సమన్వ యం చేసుకొని పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు,

## ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ఘన సన్మానం

**కోరుట్ల ఏప్రిల్ 24:** ఇటీవల ఎన్నికైన టీయూడబ్ల్యూ జేఐజేయు ప్రింట్ మీడియా కార్య వర్గ సభ్యులను మెట్ పల్లి ముస్లిం పురం యూత్ ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా సన్మానించారు మెట్ పల్లి ముస్లింపుర నూతన అ ధ్యక్షులు బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, కో శాధికారి మక్సూదులను సాలువ తో ఘనంగా సన్మానించి అభినంద నలు తెలియజేశారు.నవ్యాన్ బు ద్ధిష్ట సొసైటీ ఆధ్వ ర్యంలో కార్యవర్గాన్నీ సన్మానిం చారు.ముజ్జు, మొహ్సిన్, షాబాజ్,ఫహద్, షాదాబ్,ఫైజు, సల్మాన్,జాహిద్, జునైద్, సో మిడి రాజశేఖర్, సోమిడి శ్యాం, నీరటి నరేందర్, సోమిడి విజయ రామ్,బూరం భానుచందర్ తదిత రులు పాల్గొన్నారు.

## రెండోసారి స్టేట్ రాంక్ సాధించిన రష్ద ఆఫీఫా

**- బైపిసిలో ప్రతిభ కనబరిచిన రష్ద ఆఫీఫా**

**కోరుట్ల ఏప్రిల్ 24:** పట్టణానికి చెందిన రష్ద ఆఫీఫా షైక్ సాజిద్ ,ఫాతిమా ల కూతురు రాష్ట్రంలో రెండోసారి స్టేట్ ర్యాంక్ బై పి సి లో ఇంటర్ మీడియట్ ఫ స్ట ఇయర్ 440/ 433 5వ స్టేట్ ర్యాంక్ 2024 , ఇంటర్ మీడియట్ సెకండ్ ఇయర్ 1000/ 983 8వ స్టేట్ రాంక్ సాధించడంతో పాటు రవీంద్ర బాలికల కాలేజీలో టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా కు టుంబ సభ్యులు,కాలేజి యాజమా న్యం మరియు పట్టణ ప్రజలు శు భాకాంక్షలు తెలియజేశారు.




## ఎన్ ఎన్ రెడ్డి టెక్స్‌టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి ఆధ్వర్యంలో శ్రీవారి చలివేంద్రం ప్రారంభోత్సవం"జలం జీవం"

- నీరే జీవకోటికి ఆధారం.... బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి:** బాపూనగర్ ఎన్.ఎన్.రెడ్డి టెక్స్టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీవారి చలివేంద్రం కార్యక్రమం నిర్వహిస్తారు.ఈ చలివేంద్ర ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ గారు మరియు ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ ప్రోపరేటర్ కుశల్ సింహారెడ్డి గారు వారి స్టాంప్ మౌలానా గారు నర్సింగ్ రావు గారు మరియు నేతాజీ నగర్ కాలనీవాసులు కె నరసింహ యాదవ్ గారు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ గారు సూర్య చంద్ర రెడ్డి గారు మరియు ఎక్సైడ్ బ్యాటరీ సర్వర్ గారు కపిల్ చిట్ఫండ్ గ్రూప్ ఆఫ్ మేనేజర్స్ యాదవ్ రెడ్డి గారు మొగ్రి సత్తయ్య, అశోక్, రమేష్, దేవేందర్, కృష్ణ, ఓంకార్, రాఘవేందర్, రాజ్ కుమార్, కిషన్, కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ ప్రాణకోటికి నీరే ఆధారం నీరు లేనిదే జీవం లేదు.మంటల మండుతున్న ఎండల్లో బాటసారులకు తాగునీరు అందిస్తున్నటువంటి కుశలసింహారెడ్డి గారికి అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం కలిగి ఉండాలి అని అన్నారు.ప్రతి యేటా ఈ కార్యక్రమం నిర్వహిస్తూ ఎంతో మంది దాహార్తిని తీరుస్తూ వారి నుంచి ఆశీస్సులు అందుకుంటూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించాలని మీకు ఈ అద్భుత కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నందుకుగాను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సకల కోటి జీవులకు ఆహారం వేరు కావచ్చు కానీ దాహానికి మాత్రం నీరు కావాలి. అట్టి నీరును వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదని అన్నారు.

## భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించింది: జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్

**జోగులాంబ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్ తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన భూ భారతి చట్టం–2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ బి. ఎం సంతోష్ పాల్గొని,చట్టం మరియు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు. ఎంతో మందిమేధావులు,అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు. భూ పరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందని,గతంలో జరిగిన కొన్ని చట్టాలు, సర్వేలు, పాస్‌బుక్‌లు, ఆర్.ఓ.ఆర్ చట్టం వంటి చర్యలను గుర్తుచేశారు.ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు.ఈ చట్టాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గతంలో ధరణి ద్వారా మన జిల్లా టాప్ 5లో ఉండగా,భూ భారతి చట్టంతో ప్రక్రియలు త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచారని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో రైతులకు అర్థమయ్యేది కాదని అన్నారు. భూభారతిలో 6 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని వివరించారు.భూ భారతి చట్టంలో తహసిల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని,భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.గడువు తర్వాత ఆటోమేటిక్ గా మూటేషన్ జరుగుతుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు.గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తామన్నారు.రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని,రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, తహసిల్దార్ షాహిద బేగం, ఏవో రాజశేఖర్, ప్రజాప్రతినిధులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకి జాబ్ మేళా

**భూపాలపల్లి :** జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే యువతకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.గురువారం ఏర్పాట్లుపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, పరిశ్రమ లు, వైద్య, విద్య, ఆర్టిఓ, సింగరేణి, జెన్కో అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పదిహేను వేల మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సత్యనారాయణ రావు వివిధ శాఖల జిల్లా అధికారులకు కీలక సూచనలు చేశారు. ఏర్పాట్లుపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇప్పటి వరకు ఆన్లైన్ ద్వారా 7,624 మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు తో పాటు మంచి నీరు, మజ్జిగ, అల్పాహారం తదితర ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్ప గ్రాండ్ లో మంచినీరు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంకు సూచించారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ సొంత కార్యక్రమంగా భావించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ ఏర్పాటుతో పాటు ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర బెడ్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకి సూచించారు. కొంతమంది ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం అదే రోజు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అందుకు కంపెనీల వారీగా ఖాళీలను తెలిపే విధంగా పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. టాస్క్ కంపెనీ ప్రతినిధులు ఒకరోజు ముందుగానే హైదరాబాద్ నుండి భూపాలపల్లికి వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి, జెన్కో అధికారులు వారికి వసతితో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. 87 కంపెనీలు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారని, పెరిగే అవకాశముందని తగినట్లు ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు లేదు

- ధాన్యం కొనుగోలు లేదు: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** వైసిపి ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేదని ఆర్బికే ద్వారా ధాన్యం కొనుగోలు సక్రమంగా సాగేదని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను దగా చేస్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు.గురువారం అనపర్తి వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి పంట తీసికెళ్ళిన తర్వాత ఏదో వంక చెప్పి వెనుకకు పంపించడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.బొండాలు రకం పంట దిగుబడి ఎక్కువ రావడం,తెగులు తట్టుకుంటుదనే ఉద్దేశంతో రైతులు మొగ్గ చూపుతుంటే కేవలం మూడోవంతు కొనుగోలు చేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సత్తి పేర్కొన్నారు.మిగిలిన నియోజకవర్గాల్లో కంటే అనపర్తి నియోజకవర్గంలోనే మందకొడిగా ధాన్యం కొనుగోలు జరగడానికి కారణం ఏమిటని మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించారు.సుమారు రూ.170 తక్కువకు బయట ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ఈ సొమ్ము ఎవరి జేబులోకి వెళుతుందంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.కూటమి ప్రభుత్వం రైతులను దారుణంగా మోసం చేసిందని రైతు భరోసా,పంట నష్టం, క్రాప్ ఇన్సూరెన్స్ ఏవీ ఇవ్వడంలేదని మాజీ ఎమ్మెల్యే సత్తి ధ్వజమెత్తారు.ఎమ్మెల్యేగా ఉండగా నాపై అనేక ఆరోపణలు చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రైతులు నుండి ధాన్యం కొనుగోలు గిట్టుబాటు ధరకు సక్రమంగా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అంతే గానీ కల్లబొల్లి కబుర్లు చెప్పవద్దని సూచించారు.

## దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యుల నిరసన



**తెలుగు వెలుగు ప్రతినిధి (అశ్వారావుపేట):** పర్యాటకులపై కాశ్మీర్ పహల్‌గావ్‌లో జరిగిన ఉగ్రదాడిని దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండిరచారు. ఈ మేరకు దమ్మపేట పట్టణంలో సివిల్ జూనియర్ జడ్జెస్ కోర్టు నందు గురువారం కాశ్మీర్ నందు పహల్గాం లోని సుమారు నలుగురు తీవ్రవాదులు అమానుష్యంగా 26 మంది భారతీయులను కాల్చి చంపిన ఘటనను నిరసిస్తూ దమ్మపేట సివిల్ కోర్టు లాయర్ల సంఘం నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల బార్ సోసియేషన్ అధ్యక్షులతో పాటు వివిధ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు మారం సతీష్ మాట్లాడుతూ అమాయక భారతీయులను అమానుష్యంగా కాల్చి చంపడం కంటతడి పెట్టిస్తుందని దీనికి పాకిస్తాన్‌కు కచ్చితంగా బదులు ఇవ్వాల్సిందేనని అన్నారు. కాశ్మీర్‌లో జరిగిన సంఘటనకు నిరసనగా గురువారం కోర్టు ఆవరణము నందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని విధులను బహిష్కరించడం జరిగిందని అన్నారు. ఉగ్రవాదులను భారత ఆర్మీ కచ్చితంగా బదులు చెబుతుందని దాడిని ఖండిరచారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

## భూభారతి పై అవగాహన సదస్సు

- హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**తెలుగు వెలుగు ప్రతినిధి అశ్వరావుపేట:** తెలంగాణ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టం పై అవగాహన సదస్సు నియోజకవర్గ పరిధిలోని ములకలపల్లి లో జరిగింది. గురువారం జరిగిన ఈ సదస్సు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో జరగా శాసనసభ్యులు జారె ఆదినారాయణ హాజరయ్యారు . ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్, శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ అనాదిగా రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఇవ్వాలన్న సంకల్పంతో భూభారతి రెవిన్యూ చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ చట్టం ద్వారా భూ నమోదు, నమూనా నిబంధనలు, హక్కుల గుర్తింపు పారదర్శకంగా వేగంగా పూర్తవుతాయని పాత లోపాలను సరిదిద్దుతూ మీ భూమిపై మీ హక్కును పటిష్టం చేయడమే భూభారతి లక్ష్యం అన్నారు. ఇప్పటివరకు భూ సంబంధిత సమస్యల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయబద్ధమైన సహాయం అందుతుందన్నారు. ఇప్పటి నుంచి రెవిన్యూ వ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉండనుందన్నారు. ఈ సందర్భంలో ప్రజల నుంచి సలహాలు సూచనలు స్వీకరించి వారిలో ఉన్న అనుమానాలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గుడ్ల పుల్లారావు, ఎంపీడీవో రేవతి, ఏడిఏ రవికుమార్, ఏవో అరుణ్ బాబు,మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ కే ఇంద్రార్చిత గర్వకారణం

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- యుపిఎస్సి ర్యాంకర్ ఇంద్రార్చితను సన్మానించిన ఎమ్మెల్యే తదితర కాంగ్రెస్ శ్రేణులు
- చదువులకు కాంగ్రెస్ పెద్దపీట పెద్దపీట
- ఫెయిల్యూర్స్ చూసి సక్సెస్ సాధించా.. ఇంద్రార్చిత
- ఇంద్రార్చితకు కాంగ్రెస్ శ్రేణుల అభినందనల వెలువ







**షాద్ నగర్ :** ఎంతో కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టి పెరిగిన ప్రాంతానికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం కన్నా అదృష్టం ఏముంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. యూపీఎస్సీ ఫలితాల్లో 739వ ర్యాంకు సాధించిన షాద్ నగర్ పట్టణానికి చెందిన రాఘవేందర్ రావు అలియాస్ మంజుశ్రీ రఘు, మమతా దంపతుల కుమార్తె ఇంద్రార్చితను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ విజయకుమార్ రెడ్డి తదితర స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. కీర్తిశేషులు మంజుశ్రీ నారాయణరావు వ్యాపారం నిమిత్తం షాద్ నగర్ ప్రాంతానికి పూర్వం వచ్చారని వారి కుమారులు తన తోటి వారిని వారితో తనకు ఎంతో పరిచయం ఉందని పేర్కొన్నారు. రఘు కూతురు ఇంద్రార్చిత యుపీఎస్సీలో ర్యాంకు సాధించి ఈ ప్రాంతానికి గొప్ప పేరు ప్రక్షాతలు తీసుకురావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించిందని కొనియాడారు. ప్రభుత్వం కూడా ఉన్నత విద్య ప్రమాణాల కోసం కృషి చేస్తుందని చదువులకు పెద్దపీట వేసిందని విదేశీ విద్య చదువుకునే పేదలకు సైతం సాయం చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వాలు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా పిల్లల చదువులతో ఆటలాడుకున్నారని ఈ సందర్భంగా విమర్శించారు. చదువులకు ప్రాముఖ్యత తప్పకుండా అందిస్తామని మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తామని అన్నారు. ఇందార్చిత కుటుంబ సభ్యులను తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా కలుసుకొని వారిని సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో ఇంద్రార్చిత మరింత ఉన్నతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు రాఘవేంద్రరావు మమత దంపతులతో పాటు కుమారుడు డాక్టర్ ఇంద్రజిత్, ఇంద్రాక్షిత, ప్రశాంత్, నరసింహ తదితరులను ఎమ్మెల్యే శంకర్ అభినందించారు.

**ఫెయిల్యూర్స్ చూసి సక్సెస్ సాధించా.. ఇంద్రార్చిత...** ఈ సందర్భంగా ఇంద్రార్చిత మీడియాతో మాట్లాడుతూ ముందుగా ఫెయిల్యూర్స్ చూశానని ఆమె స్పష్టం చేశారు. బాగా కష్టపడి ఎంతో పట్టుదలతో యుపిఎస్సి లో విజయం సాధించడం జరిగిందని చెప్పారు. ఆరుసార్లు ప్రయత్నించానని చివరగా విజయం సాధించాలని ఆమె చెప్పడం విశేషం. తనకు మద్దతుగా నిలిచిన తన తల్లిదండ్రులు కుటుంబ సభ్యులకు తనకు విద్యను నేర్పిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబం వ్యాపార అభివృద్ధికి ఈ ప్రాంతం వచ్చిందని తన తాత మంజుశ్రీ నారాయణరావు ఇక్కడ ఆర్థికంగా నిలదుక్కుకున్నారని వారితో పాటు తన కుటుంబ సభ్యులు ఎంతో కష్టపడి ఇక్కడ వ్యాపారాన్ని అభివృద్ధి చేసి తనను చదువుల్లో ప్రోత్సహించారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. సమాజం కోసం తన వంతు పాత్రను కూడా పోషిస్తానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. తనను ఆశీర్వదించడానికి వచ్చిన ఎమ్మెల్యే శంకర్ తదితర పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రఘు నాయక్,ఆగ్గనూర్ బస్వాం అప్ప, ఇబ్రహీం, విజయ్ కుమార్ రెడ్డి,సోలి పూర్,శ్రీశైలం గౌడ్, జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,మురళి మోహన్ అప్పీ, పెంటయ్య,మధవులు యాదవ్, రాజు నాయక్, యువజన కాంగ్రెస్ నేత పులి మామిడి రాజేష్ గౌడ్ , జాంగారి రవి, నల్లమొని శ్రీధర్,ఖదీర్, ఖాబిర్, గోపాల్ నాయక్, నడీకూడ యాదగిరి యాదవ్, మధుర పూర్ శ్రీనివాస్, జయ ప్రకాష్ జెపి, అర్జున్ లక్ష్మ న్, కొప్పొనుర్ ప్రవీణ్, డాకం మనీష్, జగదీష్, మార్గం రాజేష్, ఆర్ శ్రీకాంత్,గంగనమొని సత్యయ్య, రోమియో రమేష్, మహాబుబ్, మల్లేష్, శంకర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు బుద్ధి చెప్పాలి

- షాద్ నగర్ హిందూ ఐక్యవేదిక హెచ్చరిక
- షాద్ నగర్‌లో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా భారీ ర్యాలీ, ప్రదర్శన
- పాకిస్తాన్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం
- దేశంలో మహిళలు ఉమ్మిస్తే పాకిస్తాన్ కొట్టుకుపోతుంది అంటూ మహిళల ఆగ్రహం
- ఫరూక్ నగర్ రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం సమర్పణ
- బిజెపి, బీఆర్ఎస్ పార్టీల సంఘీభావం
- బార్ అసోసియేషన్ తరపున న్యాయవాదుల మద్దతు
- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యుల సంఘీభావం
- షాద్ నగర్‌లో పెల్లుబికిన ప్రజా ఆగ్రహం








**షాద్ నగర్:** దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు కేంద్ర ప్రభుత్వం బుద్ధి చెప్పాలని షాద్ నగర్ హిందూ ఐక్యవేదిక నాయకులు అన్నారు. పహిల్గాం ఘటనపై స్థానిక హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా ఫరూక్ నగర్ రెవెన్యూ కార్యాలయానికి భారీ ర్యాలీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ



సందర్భంగా స్థానిక చౌరస్తాలో పాకిస్తాన్ ప్రభుత్వానికి సంబంధించిన దిష్టిబొమ్మను హిందువాదులు దద్ధం చేశారు. పాకిస్తాన్ దేశానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సీనియర్ నేతలు చెట్ల వెంకటేష్ విశ్వహిందూ పరిషత్ మఠం రాజయ్య నాగిళ్ల ప్రభాకర్ గూడెం రమేష్ గుడాల రమేష్ పేట వంశీ మహేష్ ఆధ్వర్యంలో ఈ నిరసన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హిందూ ఐక్యవేదిక నాయకులు చట్ట వెంకటేష్ మాట్లాడుతూ.. జమ్మూకాశ్మీర్ పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళిగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు బుద్ధి చెప్పాలనీ కేంద్ర ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కుహనా సెక్యులర్ వాదులు కళ్లు తెరిచి నిజమైన టెర్రరిస్టులను గుర్తించాలన్నారు. మృతులకు నివాళులు అర్పించి పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు.

**ఉమ్మి వేస్తే కొట్టుకుపోతారు – బీసీ సేన మహిళా నాయకురాలు జయ శ్రీకాంత్...** హిందూ దేశానికి సంబంధించిన మహిళలు ఉమ్మివేస్తే ఆ ఉమ్మిలో మొత్తం పాకిస్తాన్ దేశం కొట్టుకుపోతుంది అంటూ బీసీ సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ అన్నారు. ర్యాలీ ప్రదర్శన ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగిన సభలో మాట్లాడారు. పాకిస్తాన్ కు కేంద్ర ప్రభుత్వం గట్టి బుద్ధి చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. మరో వందేళ్లు ఇక్కడ తిరిగి చూడాలంటేనే భయపడేలా గుణపాఠం నేర్పాలని జయ అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు అందరూ అండగా నిలబడతారని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో చెట్ల వెంకటేష్, మఠం రచ్చయ్య, నాగిళ్ల ప్రభాకర్, గూడెం రమేష్, గుడాల రమేష్ గారు,ప్యాట వంశీసల్లా మహేష్, ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ యూనియన్ నాయకులు చందూలాల్, కిరణకుమార్, బిజెపి నాయకులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, హరిభూషణ్, కాసోజు శివ, వంశీ గారు,మచ్చలం మురళి, పసుపుల ప్రశాంత్, శ్రీనివాస్ చారి, బిఆర్ఎస్ నాయకులు కొందుటి నరేందర్ గారు,బచ్చలి నరసింహ, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, షాద్ నగర్ లాయర్స్ బార్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, ప్రభాకర్ గౌడ్, మంగు మోహనరావు, మనోహర్ రెడ్డి, మణికంఠ గారు, మాధవ్ రెడ్డి గారు, జమల్పూర్ చందు, శేఖర్ అప్పా, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, వరలక్ష్మి, సేవికసమితి నాయకులురాలు క్యామ మహేష్, రాజు, రాఘవేంద్ర, అజయ్, ఆర్కే, విజయ్, మార్వాడీ మంచ్ నాయకులు జగదీష్, కృష్ణ, గజేందర్,రాజు గారు,ప్రమోద్, కపిల్, ఒంప్రకాష్ గారు, భరత్,శుభమ్, పవన్, మహేందర్, వ్యాపారులు నాగిళ్ల భవానీశంకర్, పెద్ది రామ్మోహన్, నాగిళ్ల కిషోర్,దండు వాసు, మదుసూదన్ చారి,లక్ష్మి మెడికల్ షాప్ తదితరులు పాల్గొన్నారు.



## హెడ్ కానిస్టేబుల్స్ అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం

**జోగులాంబ గద్వాల జిల్లా ఏప్రిల్ 24:** జిల్లాలోని పోలీస్ స్టేషన్ లలో వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్స్ అధికారులతో గురువారం జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు గ్రీవెన్స్ హాల్ నందు సమావేశమై తగు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ స్టేషన్ నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్స్ ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని,పోలీస్ వ్యవస్థలో గతంలో కంటే సాంకేతిక పరిజ్ఞానం చాలా పెరిగిందని,సిసి.టిఎన్ఎస్, పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ లలో ఎవరెవరు ఏ,ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకు న్నారు. సెక్షన్ ఇంచార్జితో పాటు కేసుల ఇన్వెస్టిగేషన్ లో అవగా హన మరింత పెంచుకోవాలని అన్నారు.కోర్టు డ్యూటీ అధికా రులతో రోజు వారి కోర్టు కేసుల వివరాలు,ట్రయల్స్, సమ్మా న్స్ వివరాలు తెలుసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు దారుడికి చట్ట ప్రకారం న్యాయం చెయ్యాలని,గస్తీ డ్యూటీ వారిని రాత్రి వేళల్లో నేరాలు జరగకుండా బ్రీఫింగ్ చేసి సరైనా విధంగా జరిగేలా చూడాలని అన్నారు.పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్ ఇంప్రూవ్ అయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన హెడ్ కానిస్టేబుల్స్,వివిధ విభాగాల హెడ్ కానిస్టేబుల్స్,పాల్గొన్నారు.

## వరి గడ్డితో వెళుతున్న ట్రాక్టర్ తగిలి క్రిందపడిన విగ్రహం

- గతంలో కూడా అనేక సందర్భాలలో వరి గడ్డి ట్రాక్టర్లతో క్రింద పడిన విగ్రహాలు
- సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్న పట్టణ ప్రజలు



**జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ లో వాహీద్ మొబైల్ షాప్ ముందు వరిగడ్డితో వెళు తున్న ట్రాక్టర్ విగ్రహానికి తగిలి పూర్తిగా కింద పడడం జరిగింది.వరిగడ్డి ట్రాక్టర్లు ఎక్కువ మొత్తంలో వరిగడ్డిని తీసుకురావడంతో ఈ వాహనాలు పట్టణంలో రావడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వరి గడ్డి ట్రాక్టర్ల వల్ల గతంలో మరియు నేటికి వరిగడ్డి ట్రాక్టర్ విగ్రహానికి తగిలి దిమ్మె విరిగి విగ్రహం కూలి పడడం జరిగింది.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధిక లోడుతో వస్తున్న వరి గడ్డి ట్రాక్టర్లను ఔటర్ రింగ్ రోడ్డు వైపు దారి మళ్లించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు సంబంధిత శాఖ అధికారులకు కోరుతున్నారు. మున్సిపల్ అధికారుల స్పందించి అట్టి విగ్రహాన్ని సరి చేయాల్సిందిగా కోరుతున్నారు.

## చలో వరంగల్ సభకు వచ్చే కార్యకర్తలకు భోజనం ఏర్పాటు కోసం స్థలం పరిశీలన

**జోగులాంబ గద్వాల్:** గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఈ నెల 27వ తేదీన వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గద్వాల నియోజకవర్గం నుంచి వచ్చే నాయకులు,కార్యకర్తలకు లిభోజనం ఏర్పాటు కోసం స్థలాన్ని పాలమాకుల బైపాస్ దగ్గర చిన్న జీయర్ స్వామి ఆశ్రమం ఎదురుగా,ఉన్న స్థలాన్ని పార్టీ నాయకులతో కలిసి,తనే స్వయంగా వెళ్ళి పరిశీలించారు.ఈ సందర్భంగా సభ రోజు అక్కడకు చేరుకునే కార్యకర్తలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం మరియు ఇబ్బంది లేకుండా చూడాలని పార్టీ నాయకులు సూచించారు.వీరితో పాటు,చక్రిదర్ రావు,పాతపాలెం శ్రీనివాస్ గౌడ్,మోనేష్,వెంకటేష్ నాయుడు,రాజు నాయుడు,రాయపురం వీరేష్,శ్రీ రాములు,మరియు తదితరులు ఉన్నారు.



## నల్లచెరువు కట్ట సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

### - అహల్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే



**వనపర్తి :** వనపర్తి పట్టణం నల్ల చెరువు సుందరీ కరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం అయన నల్ల చెరువు కట్టపై ఉదయపు నడక చేపట్టారుకట్ట పై ఉన్న పట్టణ వాసులతో అయన మాట్లాడారు.నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లోని యువకులతో, చిన్నారులతో మాట్లాడారుకట్టపై ఉన్న చెట్ల ను తొలగించి పూలచెట్లను నాట్టాలని సూచించారు.కిరణం దుకాణ దారులతో ముచటించారు చిరువ్యాపారులతో మాట్లాడా రు నల్లచెరువు కట్టను పూర్తి స్థాయిలో సుందరీకరణ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టుచీర కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**వనపర్తి :**కడుకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ కూతురు పుట్టుచీర కార్య క్రమానికి హాజరైన లినేషనల్ హెడ్ ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫె షనల్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్ కృష్ణ కుమార్ రెడ్డి డీలర్ రాములు చిలక శంకరయ్య పరశురాములు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి వ్యాల్ల హరీష్ రెడ్డి చేయూత..!

### - పేద ముస్లిం యువతి వివాహానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయం..!



**గోదావరిఖని: ఏప్రిల్ 24:** రామగుండం కార్పొరేషన్ 47వ డివిజన్ కీ చెందిన నిరుపేద ముస్లిం కీర్తి శేషులు అజీమ్ కుమార్తె ఆఫీఫా వివాహ ఖర్చులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆదేశానుసారం విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ కో అప్షన్ మేంబర్ తస్నీమ్ భాను జహీద్ పాషా ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో తస్నీమ్ భాను మాట్లాడుతూ.. అమెరికాలో వున్నా కూడా రామగుండం నియోజకవర్గంలో ప్రతి పేదవాడి కష్టాన్ని తెలుసుకొని వారి సమస్యలు పరిష్కారించె విధంగా ఆర్థిక సహాయం అందించడంలో వ్యాల్ల హరీష్ రెడ్డి ముందుంటారని ముస్లిం సమాజంలో వారి సేవల వలన చాలా మంది పేద కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని అన్నారు. రామగుండం నియోజకవర్గం ముస్లిం సమాజం తరుపున వారికి ధన్యవాదములు తెలియజేస్తూన్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొలాడి శ్రీనివాస్ రావు, బూరుగు వంశీకృష్ణ, రొడ్డ సంపత్, కొల్లూరి ప్రసాద్, షఫీ ఖాన్ ముస్లిం మత పెద్దలు తహసీన్, జానీ మియా, ఖాజా మయి నోద్దిన్, షాకీర్ మౌలానా, ఫరూక్ బాయ్, పర్వీన్ రహీమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి మొగుడికి చెక్..!

- అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని హత్య
- హత్య కేసును చేదించిన షాద్ నగర్ పోలీసులు
- ప్రియుడుతో కలిసి భర్తను హతమార్చి డ్రామా
- షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ సిహెచ్ రంగస్వామి
- ఇద్దరు అరెస్ట్ - ఆటో, వేట కొడవలి సీజ్
- రిమాండ్‌కు తరలింపు





**షాద్ నగర్ :** తమ అక్రమ సంబంధానికి అడ్డు తగులుతున్నాడని సొంత భర్తనే ప్రియుడితో కలిసి దారుణంగా హత్య చేసిన సంఘటన సంచలనం రేకెత్తించింది. భర్తను హతమార్చి చివరకు తానే పోలీసులకు కనిపించడం లేదని ఫిర్యాదు చేసి పోలీసులకు సైతం ట్విస్ట్ ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎన్ సిహెచ్ రంగస్వామి తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి **భర్తను హత్య చేసి పోలీసులకు ఫిర్యాదు** ఫరూక్ నగర్ మండలం చిన్న చిల్కమర్రి గ్రామానికి చెందిన ముద్దునోళ్ల ఎరుకలి మౌనిక తన భర్త ఎరుకలి యాదయ్య (32) గత ఫిబ్రవరి 19వ తేదీన కనిపించకుండా పోయాడని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో మౌనిక ఫిర్యాదు చేసింది. పట్టణ విజయ్ కుమార్ ఎఫ్ఐఆర్ నెంబర్ 205/ 2025 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. **అక్రమ సంబంధం నేపథ్యంలో..**కేసు నమోదు చేసుకున్న పోలీసులు శంషాబాద్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, స్థానిక ఏసిపి సిహెచ్ రంగస్వామి ఆధ్వర్యంలో పట్టణ సీఐ విజయ్ కుమార్ ఎస్సైసుశీల, హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్, సిబ్బంది సువర్ణ నరేందర్ రాజేష్ కరుణాకర్ ల బృందం ఈ కేసులో విచారణ మొదలుపెట్టినట్లు ఏసిపి రంగస్వామి తెలిపారు. అయితే ఈ కేసులో ఎరుకలి మౌనికకు ఫరూక్ నగర్ మండలం కందివనం గ్రామానికి చెందిన ఎరుకలి అశోక్ (ఆటో డ్రైవర్) తో అక్రమ సంబంధం సాగుతోంది. 8 సంవత్సరాల క్రితం ఎరుకలి మౌనికతో యాదయ్యకు వివాహం జరిగింది. మృతుడికి ఇద్దరు పిల్లలు. మృతుడు కూలి పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మందు తాగుతూ ఇంటి అవసరాలకు డబ్బులు ఇవ్వకుండా సంసారం విషయంలో ఎరుకలి మౌనికకు తరచు గొడవ జరిగేది. చిలకమర్రి గ్రామం పక్కన గల రాఘవేంద్ర పత్తి కంపెనీలో పనికి వెళ్తున్న మౌనికకు అదే కంపెనీలో ఆటో డ్రైవర్ గా పని చేసే ఎరుకలి అశోక్ తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త అక్రమ సంబంధానికి దారితీసిందని ఏసీపి తెలిపారు. మౌనిక భర్త యాదయ్య తరచూ కొడుతున్నాడన్న సమాచారంతో అశోక్, మౌనికలు కలిసి తమ అక్రమ సంబంధానికి అడ్డు లేకుండా చేయాలని ఉద్దేశంతో ఫిబ్రవరి 18వ తేదీన సాయంత్రం ఏడు గంటల సమయంలో అశోక్ మృతుడు యాదయ్యను తన బాబాయి యొక్క ఊరు రామంజపూర్ లో విందు ఉందని వెంట తీసుకువెళ్లాడు. యాదయ్య మౌనికలను ఆటోలో తీసుకెళ్లిన అశోక్ రాత్రి 11 గంటల సమయంలో గూడూరు గ్రామం పెద్దగట్టు తాండ దాటిన తర్వాత రోడ్డు పక్కన ఆటో నిలిపి నిర్మానుష ప్రదేశానికి తీసుకువెళ్లి బాగా మద్యం తాగించారు. బాగా మద్యం తాగిన యాదయ్య నిధుల్లోకి జారుకోగానే ఒక వేట కొడవలితో మృతుడి గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. అంతేకాకుండా తమ వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను అతనిపై పోసి శవాన్ని కాల్చినట్లు ఏసిపి రంగస్వామి తెలిపారు. **దొరికారు ఇలా..**నేరం జరిగాక ఇరుకలి మౌనిక అశోక్ లు పట్టణంలోని అయ్యప్ప కాలనీలో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని సహజీవనం చేస్తున్నారనీ ఏసిపి పేర్కొన్నారు. వీరిపై అనుమానం వచ్చిన పోలీసులు దర్యాప్తులో భాగంగా ఏప్రిల్ 23వ తేదీన ఇరువురిని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారించారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తడబడి ఉన్న వాస్తవ విషయాలను ఒప్పుకున్నారు అని ఏసిపి తెలిపారు. ఈ సందర్భంగా ఎక్కడ హత్య చేసి శవాన్ని పాతిపెట్టారు అక్కడికి నేరస్తులను తీసుకువెళ్లి వాస్తవాలు తెలుసుకున్నట్లు ఏసీపి తెలిపారు.అప్పటికే శవం పూర్తిగా ఎముకల గూడుగా మిగిలిందని సదరు ఎముకలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఒక ఆటో, వేట కొడవలి హత్యకు ఉపయోగించిన వస్తువులను సీజ్ చేసినట్లు ఏసీపి రంగస్వామి తెలిపారు. అక్రమ సంబంధం నేపథ్యంలోనే ఎరుకలి యాదయ్యను దారుణంగా హతమార్చి చంపారని, నిందితులు నేరం ఒప్పుకోవడంతో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు రంగస్వామి తెలిపారు. ఈ కేసులో చాకచకంగా పనిచేసిన సీఐ విజయ్ కుమార్, ఎస్సై సుశీల, హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్ సిబ్బంది సువర్ణ నరేందర్ రాజేష్ కరుణాకర్ లకు తగిన రివార్డులను ఇప్పించేందుకు పై అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎస్ఐ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం

- దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచింది.
- రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ అనేక కార్యక్రమాలు చేపట్టింది, భూ సమస్యల పరిష్కారానికి "భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025",
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్









**డోర్నకల్ ఏప్రిల్ 24 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు గురువారం డోర్నకర్ మండల కేంద్రం, గోళ్ళచర్ల విజయ గార్డెన్ లో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మాట్లాడుతూరైతు సంక్షేమం కోసం రైతు భరోసా, రుణా మాఫీ, భూ భారతీ చట్టం, మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు స్వయం ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం, అమలు, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు, సన్న బియ్యం పథకం, బోనస్ పథకం, దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.గ్రామాలలో సర్వే చేసి, హద్దులు, నక్ష సిద్ధం చేయాలని సూచించారు.రైతులు, ప్రజలు చెరువు పూడిక తీతలు, చేపట్టి చెరువుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవలన్నారు, గ్రామాలలో మొక్కలు నాటాలన్నారు,రైతులు ఆధునిక పంటల పై మొగ్గు చూపాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలు చేర్చాలని సూచించారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు, అందుతాయని, ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది.గత ధరణిలో రెవిన్యూ అధికా రులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు,ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు, క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, మాట్లాడుతూ నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు, ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ. నరసింహామూర్తి, స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపిడిఓ శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# విలువల ఒడి.. బోయినపల్లి బడి

**● విద్యార్థులను చేర్పించాలని ఉపాధ్యాయుల ప్రచారం**



**రాజంపేట ఏప్రిల్ 24 :-** బోయనపల్లి బడి విలువలు మార్కుల బడి అంటూ గురువారం రాజంపేట మండలం బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రచార రథం ద్వారా బోయినపల్లి చుట్టుపక్కల గ్రామాల్లో పర్యటించి మా పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలంటూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులతో కలిసి కొత్త తరహా ప్రచారానికి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రచార పర్వం పల్లెల్లోని విద్యార్థులను తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆకర్షించింది. పదవ తరగతి లో ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థిని విద్యార్థులు వివరాలతో కూడిన ఫ్లెక్సీ ని,మైక్ ఏర్పాటు చేసుకొని పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఈ రథంపై పాఠశాల పరిధిలో వచ్చే అన్ని గ్రామాలల్లో విస్తృతంగా పర్యటించి ప్రైవేటు పాఠశాలల కంటే తమ పాఠశాలలో దీటైన విద్యాబోధన వసతులు ఉన్నాయంటూ ప్రచారాన్ని నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలల మాదిరిగా లక్షలాది రూపాయలకు ఖర్చు చేయకుండా ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు నైపుణ్యం సాధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే ఉత్తమ విద్యా బోధన,డొక్కా సీతమ్మ ఉచిత మధ్యాహ్నం భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటుబుక్కులు, ఉచిత స్కూల్ యూనిఫారం, ఉచితంగా కాలి బూట్లు,అమ్మ ఒడి, డిజిటల్ క్లాస్ లు,లైబ్రరీ, ల్యాబ్,క్రీడలు అందించ నున్నట్లు వారు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు భారతీ మాట్లాడుతూ మండల స్థాయిలో తమ విద్యార్థిని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ఫలితాలు సాధించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో తమ పాఠశాల నూటికి నూరు శాతం ఫలితాల సాధనే ధ్యేయం గా ఇప్పటినుంచి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగా నే ప్రత్యేక ప్రచార రథం ద్వారా గ్రామాలల్లో ప్రభుత్వ పాఠశాల పై ప్రజల్లో ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్న వనరులను ఉపయోగించుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరి ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు.

# వసతి గృహ నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

**● పత్తికొండ బాలసదనం తనిఖీ నిర్వహించిన జడ్జి**



**పత్తికొండ ఏప్రిల్ 24:-** వసతి గృహాల నిర్వహణ పట్ల వాటి నిర్వాహకులు నిర్లక్ష్యం చేయకుండా, ఇక్కడ ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి అన్నారు. గురువారం కర్నూలు జిల్లా పత్తికొండ బాలసదనం వసతి గృహాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్తి గారి ఆదేశాల మేరకు ఆయన పత్తికొండలో బాలసదనమును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. బాలసదనం సూపరిండెంట్ సుజాతను అడిగి ఇక్కడ ఎంత మంది విద్యార్థులు ఉంటున్నారు, వారి వివరాలు నమోదు చేశారా లేదా,వారికి అందిస్తున్న ఆహారం సక్రమంగా అందిస్తున్నారా లేదా, ఆరోగ్యపరంగా సమస్యలు వస్తే తీసుకునే జాగ్రత్తలు, వంట గదులు, స్నానపు గదులు తదితర వాటిని దగ్గరుండి పరిశీలించారు. సదనంలో రెండు రూముల్లో పైపెచ్చులు ఊడి ఉండడంతో వాటిని మరమత్తు చేయించాలని ఆదేశించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు విషయాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులను పిలిపించి వారికి పౌష్టికాహారం సక్రమంగా అందుతుందా లేదా అనే వివరాలను ఆరా తీశారు. ఇక్కడ సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పానెల్ న్యాయవాదులు సూరజ్ నబి, దామోదరచారి, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు జె. రవికుమార్, ఏ ఎస్ ఐ హేమ్లా నాయక్, లోకదాల సిబ్బంది రాఘవేంద్ర, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లూమ్ నేత కార్మికులకు 500యూనిట్ ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలి

**● ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి వినతి**



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 24:-** సింగల్ ఫేస్ విద్యుత్ కనెక్షన్ కలిగిన పవర్ లూమ్ నేత కార్మికులు 500యూనిట్ ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని బిజెపి జిల్లా చేనేత సెల్ కన్వీనర్ శిలివేరి వెంకటేశ్వర్లు కోరారు. ఈ విషయమై గురువారం ఆయన స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గతంలో 3 ఫేస్ విద్యుత్ కనెక్షన్ కలిగిన 5 హెచ్.పి. వరుకు లోడు కలిగిన పవర్ రూమ్ యూనిట్ కు 50% సబ్సిడీ అందించేవారని, ఇప్పుడు 10,534 పవర్ లూమ్ యూనిట్లకు నెలకు 500 యూనిట్ ఉచిత విద్యుత్ ఇవ్వాలని చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ మంగళగిరి వారు ప్రతిపాదించారని వివరించారు. కడప జిల్లాలోని జమ్మలమడుగు, ప్రొద్దుటూరు నియోజకవర్గాలలో సింగల్ ఫేస్ కలిగిన పవర్ లూమ్ మగ్గాలు 4,000 నుండి 5,000 వరుకు పవర్లూమ్ నేత కార్మిక కుటుంబాలు ఉన్నాయని, పవర్ లూమ్ నేత కార్మికుల డిమాండ్ల చేనేత చేతి వృత్తి నేత కార్మికుల కుటుంబాలకు నెలకు 100 నుండి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రతిపాదించారన్నారు. అలాగే పవర్లూమ్ నేత కార్మికుల కుటుంబాలకు కూడా సింగల్ ఫేస్ విద్యుత్ కనెక్షన్ కలిగిన కార్మికుల కుటుంబాలకు కూడా నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు అయ్యేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. కడప జిల్లా చేనేత మరియు జౌళి శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా పవర్లూమ్ నేత కార్మికుల వివరాలు సేకరించి ఈ పథకం అమలు అయ్యేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. చేతి వృత్తి నేత కార్మికులు కు 50 సంవత్సరాలకు పెన్షన్ ఈ విధానం పవర్ లూమ్ నేత కార్మికుల ని కూడా పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలని కోరారు. ఈ విషయాలను చేనేత మరియు జౌళి శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (ప్రిన్సిపల్ సెక్రెటరీ) వారి దృష్టికి తీసుకొని పోవాలని, పవర్ లూమ్ నేత కార్మికుల 500 ఉచిత విద్యుత్ పథకం అమలు అయ్యేలా విధంగా చర్యలు తీసుకుంటారని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షులు 1 వంకదారి నరేంద్ర రావు, ప్రధాన కార్యదర్శి చెన్నా మోహన్ పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలి

**● క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలి**

**● నేర సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) .యం.వెంకటాద్రి**



**రాయచోటి ఏప్రిల్ 24:**పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, ఎస్పీ ఆదేశాల మేరకు, నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) .యం.వెంకటాద్రి పోలీస్ అధికారులను ఆదేశించారు. రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ "నేర సమీక్షా" మదనపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నేర నిరూపణలకు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మరోసారి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గతంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, నిషేదిత మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలపై యువతను, ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశం లో మదనపల్లె డిఎస్పీ ఎస్.మహేంద్ర సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# పహల్గాం బాధితులకు కోర్టులో సంతాపం తెలిపిన న్యాయమూర్తులు



**రాయచోటి ఏప్రిల్ 24:** కాశ్మీర్లోని పహల్గాం లో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులందరికీ సంతాపాన్ని రాయచోటి ఐదవ ఆదరణ జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి నేతృత్వంలో న్యాయవాదులు తెలియజేశారు. గురువారం ఉదయం కోర్టు విధులను ప్రారంభించే ముందు ఉదయం 10:30 గంటలకు న్యాయమూర్తి కోర్టు హాల్లోనికి రాగానే పహల్గాం లో ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాల పాటు మౌనవహించి సంతాపాన్ని ప్రకటించాలని ఆయన న్యాయవాదులకు సూచించారు. న్యాయమూర్తి తో పాటు న్యాయవాదులందరూ కూడా రెండు నిమిషాలు మౌనం వహించి దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులైన 27 మందికి సంతాపాన్ని, అదేవిధంగా వారి కుటుంబ సభ్యులందరికీ కూడా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి ప్రసూన అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తేజస్విని ఆయా కోర్టు హాల్స్ నందు న్యాయవాదులతో కలిసి ప్రహల్గాం బాధితులకు సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డి భాష ఉపాధ్యక్షులు ధనుంజయ్ కుమార్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

**● మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి ఏప్రిల్ 24:-** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ నందు మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిల్స్ వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ తదితర పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ట్రై సైకిల్స్ వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ వంటి పరికరాలను వారికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పరికరాలన్నీ విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజులలో అర్హత ఉన్న వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులకు ఇచ్చే ఈ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు సమాజంలో ఎవరికీ తక్కువ కాదని వీరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రతి వ్యక్తిలో ఒక ప్రత్యేకత, నైపుణ్యం ఉంటుందని, విభిన్న ప్రతిభావంతులలో ఎంతో నైపుణ్యం గలవారు ఉన్నారని అన్నారు. సమాజంలో ఉన్నత స్థాయిలో జీవించుటకు విభిన్న ప్రతిభావంతులకు వైకల్యం అడ్డుకాదని పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... ఇది విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ప్రభుత్వ పథకాలన్నీ విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు.



# సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



**రాజంపేట ఏప్రిల్ 24 :-** రాజంపేట పట్టణం టి.అగ్రహారం కు చెందిన కదిరి మారయ్య కు సీఎం సహాయ నిధి కింద మంజూరైన "లక్ష యాభైఒకటి ఐదువందల తొంబై ఐదు రుపాయల చెక్కును జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు లబ్దిదారుడికి అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, రాజంపేట మండల జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ, శివశంకర్ రాజు, కొండేటి రవి కుమార్, గాజుల కుళాయప్ప, పత్తి నారాయణ, రాష్ట్ర చేనేత నాయకులు రాటాల రామయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రంగనాథ స్వామి ఆలయ కోనేరు ప్రారంభం



**పులివెందుల ఏప్రిల్ 24:-** పులివెందుల పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాథ స్వామి ఆలయానికి సంబంధించిన కోనేరును ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రారంభించారు. సుమారు 68 లక్షలతో ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా కోనేటిని నిర్మించారు. గురువారం జరిగిన కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పాల్గొని కోనేటికీ జల హారతి ఇచ్చారు ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి కోనేటికి ప్రత్యేక పూజలను నిర్వహించారు అనంతరం ఆయన కోనేరును ప్రారంభించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు, వైసిపి నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ట



**రాజంపేట ఏప్రిల్ 24 :-** రాజంపేట మండలం శేషమాంబ పురం పంచాయతీలోని సీతారామపురంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీ గణపతి, శ్రీ సీతారామ లక్ష్మణ, హనుమత్ సమేత శ్రీ రాధాకృష్ణ, శివ, నాగదేవత, శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. సి.వి రమణ గ్రామస్తుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు, ఎమ్మెల్యే ఆకే పాట అమర్నాథరెడ్డి లో హాజరయ్యారు. ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన బత్యాల చంగల్ రాయుడు, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిలకు గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం వారి పేర్లతో అర్చన చేయించి శాలవారితో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భారతాల శ్రీధర్ బాబు యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు మునగాల అంకాలయ్యగారి ప్రసాద్ పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు క్యాష్ ప్రైజ్ అందజేసిన మంత్రి

**రాయచోటి ఏప్రిల్ 24:-** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురు వారం రాయచోటి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూ ల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి 2024-25 అకాడమిక్ ఇయర్ లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థినులకు క్యాష్ ప్రైస్ అందజేశారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకున్నట్లైతే వారికి మరిన్ని ప్రోత్సాహక బహుమతులు ఇస్తానన్నారు. వీరబల్లి , పెద్దవీడు గ్రామం, జడ్పీ హైస్కూల్లో చదువుతున్న మేఘన పదవ తరగతిలో 595 మార్కులు, మదనపల్లె మండల పరిధిలోని నేరుగట్టుపల్లె జడ్పీ హైస్కూల్ విద్యార్థిని బి. ధనుశ్రీ 591 మార్కులు సాధించడంతో వీరిద్దరికీ మంత్రివర్యులు క్యాష్ ప్రైస్ అందజేశారు.



తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక


## విద్యుత్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి





**రాయచోటి ఏప్రిల్ 24:-** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటి పట్టణంలోని విద్యుత్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూవేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉన్న సందర్భంగా ప్రజల దాహం తీర్చేందుకు విద్యుత్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. దాతలు ముందుకు వచ్చి జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు తమ సమస్యల పరిష్కారార్థం వస్తుంటారని వారికి అందుబాటులో మంచినీరు ఏర్పాటు చేయాలన్నారు.

## బీసీ భవన్ ఏర్పాటు చేయాలి

### - అన్నమయ్య జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం



**రాయచోటి ఏప్రిల్ 24 :-** జిల్లాలో బీసీల అందరికీ బీసీ భవనము ఏర్పాటు చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి కి బీసీ సంఘం అధ్యక్షురాలు డిపద్మ యాదవ్ మరియు కార్యవర్గ కమిటీ సంఘ నాయకులు అందరూ కలిసి వినతి పత్రం సమర్పించారు వినతి పత్రంలో జిల్లాలో బీసీల అందరికీ బీసీ భవనము ఏర్పాటు చేయాలని త్వరగాఅందుకుగాను కలెక్టర్ సానుకూలంగా స్పందించినారు ఈ కార్యక్రమానికి వర్కింగ్ ప్రెసిడెంట్ టీవీ రమణ, గౌరవఅధ్యక్షులు ఎం రామ, పివి రమణ, సునీత, బి సాంబశివ, జి రాజా, పురం నాగేశ్వరరావు, రామాంజనేయులు, పి జయరాం మరియు బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

**రాయచోటి ఏప్రిల్ 24:-** రాయచోటి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సభా భవనం నందు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతిపిత మహాత్మా గాంధీజీకి మరియు రాజ్యాంగ నిర్మాత డా బి. ఆర్ అంబేద్కర్ కి నివాళులు అర్పించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.అసలు ఏప్రిల్ 24 నాడే ఎందుకు జరుపుకుంటున్నాం?ఏప్రిల్ 24 ,1993 నాడే 73వ రాజ్యాంగ సవరణ చట్టం'1992 అమలులోకి వచ్చింది.అందుకే ఈ రోజు ను పంచాయతీ రాజ్ దినోత్సవం గా జరుపుకుంటున్నాం.ఈ రాజ్యాంగ సవరణ దేశ వ్యాప్తంగా పంచాయతీ రాజ్ వ్యవస్థ కుదిశా నిర్దేశం ఇచ్చింది. 3 అంచెల వ్యవస్థ ను తప్పనిసరి చేశారని మండల విస్తారాణాధికారి అయిన శ్రీ సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీ యం.మధుసూధన రెడ్డి, కార్యాలయ సిబ్బంది, హౌసింగ్ ఎ.ఈ శ్రీ రామ్మోహన్ రెడ్డి ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## నాడు జగనన్న నాటిన చదువుల విత్తనం చెట్టుగా మారి నేడు అద్భుత పలితాలు ఇస్తోంది

**● మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి ఏప్రిల్ 24:-** సంకల్ప బలం ఉండాలే కానీ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు మాజీ సీఎం వైఎస్ జగన్.ఎంతో దూరదృష్టితో ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయాలు నేడు పలితాలు ఇస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాల లకు ప్రాణంపోసి చదువుల విప్లవం తీసుకొచ్చిన గత జగన్ ప్రభుత్వం భావి ప్రభుత్వాలకు దారి చూపుతోంది.విద్యా రంగానికి దశ,దిశ ఆయన చూపిన ముందు చూపు,పేదల చదువుల కోసం ఆయన పడిన తపన చిరస్థాయిగా నిలిచింది. పేద కుటుంబాల పిల్లలు ప్రపంచంతో పోటీ పడేలా , తరతరాల తలరాతలను మార్చాలని వైఎస్ జగన్ విద్యావ్యస్థలో సంస్కరణల విప్లవం తీసుకువచ్చారు.నాడు నేడు పేరుతో కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలను కార్పోరేట్ కు ధీటుగా తీర్చిదిద్దారు. విద్యాబోధనలోనూ సమూల మార్పులు చేశారు.ఫలితంగా తాజా పదవ తరగతి, ఇంటర్ పలితాలలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు కార్పోరేట్ విద్యార్థులతో పోటీపడి మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఫస్ట్ క్లాస్ లో పాసైతే ఒకప్పుడు పెద్ద గొప్ప.కానీ నేడు ఆ పరిస్థితి మారింది.గత జగన్ ప్రభుత్వం విద్యారంగం లో తీసుకు వచ్చిన విప్లవాత్మక మార్పులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా రాణిస్తున్నారు.నాడు జగనన్న నాటిన చదువుల విత్తనం చెట్టుగా మారి నేడు అద్భుత పలితాలు ఇస్తోంది.మనబడి నాడు నేడు, అమ్మఒడి, విద్యాకానుక, గోరుముద్ద తదితర కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ప్రగతిబాట పట్టాయి.ట్యాబ్స్ పంపిణీ,ఐ ఎఫ్ పి లతో డిజిటల్ విద్యాబోధనకు నాంది పలికారు. రాష్ట్రంలో అత్యధికంగా ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థ 598/600 మార్కులు సాధించడం విశేషం.ఇంగ్లీష్ మీడియంలో చదివిన విద్యార్థులు కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా 500 మార్కులు సాధించిన విద్యార్థులు కోకొల్లలు.రాయచోటి టౌన్ అండ్ రూరల్ మండలంఏపిలవంకపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన తనుశ్రీ కి 582, మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన కౌశిక్ అహమ్మద్ కు 581, అహమ్మద్ కు 581,మోడల్ స్కూల్ కు చెందిన నిశ్రిన్ కు 578, కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలకు చెందిన ఆఫీఫా అంజుమ్ కు 578 మార్కులు వచ్చాయి.

## వేసవి దాహాన్ని తీర్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

**● సానపు రెడ్డి శివ కోటిరెడ్డి, సానపు రెడ్డి శ్రీనాథ్ రెడ్డి**



**కడప ఏప్రిల్ 24:-** వేసవిలో నీటి ఎద్దడిని తట్టుకునేందుకు ఎంతోమందికి దాహాన్ని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని 12 వ డివిజన్ కార్పొరేటర్ సానప రెడ్డి శివకోటి రెడ్డి, సానపు రెడ్డి శ్రీనాథ్ రెడ్డిలు అన్నారు. గురువారం నగరంలోని వై జంక్షన్ లో సానపురెడ్డి వారి కూల్ వాటర్ చలివేంద్రాను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో బస్టాండ్ ఆఫీస్ సమీపాన ఉన్న వై జంక్షన్లో ఎక్కువమంది ప్రజలు తిరిగే ప్రాంతమనీ ఇటువంటి ప్రాంతంలో చలివేంద్రాను ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీర్చేందుకు ఏర్పాటు చేశామని అన్నారు. వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీరు అందించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, హాజీ, పురుషోత్తం రెడ్డి, రామకృష్ణారెడ్డి, మనోహర్ రెడ్డి, ఆర్ ఎన్. బాబు, బాల, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లిలో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

**వేంపల్లి ఏప్రిల్ 24:-**వేంపల్లి లో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి ప్రారంభించారుఅనంతరం చింతలమడుగు పల్లి సమీపంలో నీటి ఎద్దడి కారణంగా ఎండిపోతున్న తమల పాకుల తోటలను రైతులతో కలిసి పరిశీలించిన బీటెక్ రవి పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి మాట్లాడుతూ10, 15 రోజుల్లో వేంపల్లి పాపాగ్నికి కృష్ణాజిల్లాలను తీసుకొస్తాం. నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీటిని నింపాం యుద్ధ ప్రాతిపదికన నంది పల్లె చెరువుకు నీటిని అందించి.అక్కడ నుంచి కాలువల ద్వారా వేంపల్లి పాపాఘ్న నదికి కృష్ణాజిల్లాలను తీసుకొస్తాంఎండిపోతున్న పంటలకు నీరు అందించి కాపాడుతాంఫైనల్స్ ఇయర్ ఎండింగ్ కాబట్టి రోడ్డు పనులు ఆలస్యం అవుతున్నాయి త్వరలో సీఎం చంద్రబాబుతో మాట్లాడి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించిరోడ్డు పనులను పూర్తి చేస్తాం.వేంపల్లి పాపాఘ్న నదికి నీరు వస్తే.. త్రాగు, సాగునీటికి ఇబ్బంది ఉండదు అని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**● రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి ఏప్రిల్ 24:-** వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. ఎంతోమంది పేదలు వైద్యం పొందేందుకు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారని డాక్టర్లు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వైద్యులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. దేవుడు తర్వాత దేవుడిగా భావించే డాక్టర్లు అందరూ కూడా పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యం అందుతుందనే నమ్మకాన్ని ప్రజలలో కల్పించాలన్నారు. లక్కిరెడ్డిపల్లె కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న డాక్టర్లు సిబ్బంది కి ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు.

## గోపాల్ - ఇ - స్కూల్ సమ్మర్ కల్చరల్ క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలి



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 24:-** స్థానిక త్రీ టౌన్ పోలీసు స్టేషను ప్రక్కన వున్న ఇస్కాన్ మందిరంలో నిర్వహించే గోపాల్ – ఇ – స్కూల్ సమ్మర్ కల్చరల్ క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలని ఇస్కాన్ ప్రతినిధులు శబరీష్, రామ్మోహన్ తెలిపారు. గురువారం వారు స్థానిక ప్రెస్ క్లబ్ లో ఈ విషయమై విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 6,7,8,9 తరగతుల విద్యార్థిని విద్యార్థులకు 500 రూపాయల ప్రవేశ రుసుముతో ఏప్రిల్ 28 నుండి మే 11 వరకు ప్రతి రోజు ఉదయం 9.45 నుండి 12 గంటల వరకు నిర్వహించే ఈ క్యాంప్ లో భాగంగా భగవద్గీత శ్లోకాలు, అర్థాలు, నీతి కథలు, ధ్యానం, క్రీడలు, నృత్యం నేర్పబడునని వివరించారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి మే 10వ తేదీన పరీక్ష నిర్వహించి, సమాన మార్కులు వస్తే లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేసి 11వ తేదీన ప్రథమ బహుమతి 10,000, ద్వితీయ బహుమతి 5000, తృతీయ బహుమతి 2,500, 10 కన్సొలేషన్ బహుమతులు అందిస్తామని తెలిపారు. కావున విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అంకాలమ్మ గూడురులో అంకాలమ్మ తల్లీ తిరుణాల

**● బండలాగుడు పోటీలను ప్రారంభించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి**



**సింహాద్రిపురం ఏప్రిల్ 24:-** ఈ వేడుకల్లో భాగంగా పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు ఈ సందర్భంగా బీటెక్ రవి ని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ టీడీపీ నాయకులు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారుఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను బీటెక్ రవి ప్రారంభించారుఅనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ సంస్కృతి,సాంప్రదాయాలు ప్రతిభింబించేలా బండలాగుడు పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు.రైతులందరు రాజీకియాలతో సంబంధం లేకుండా ఈ పోటీలను భక్తిశ్రద్దలతో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు వెంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ,తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి ,పులివెందుల మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి వేముల మండల టీడీపీ నాయకుడు అంకిరెడ్డి అంకాలమ్మ గూడురు టీడీపీ నాయకులు, అమర్నాథ్ రెడ్డి, అంకి రెడ్డి, బాబు రెడ్డి, సాంబశివరెడ్డి,శివ మోహన్ రెడ్డి, ఆనంద్ రెడ్డి ,సదాశివ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఆలయ కమిటీ చైర్మన్ సోమా కొండారెడ్డి ,సభ్యులు పాల్గొన్నారు

## అమాయకుల పై ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య

**● వైఎస్సార్ సిపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్**



**రాయచోటి ఏప్రిల్ 24:-** జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం లో పర్యాటకుల పై ఉగ్రవాదుల దాడి చేయడం చాల బాధాకరం అన్నారు వైఎస్సార్ సిపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్.పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడిని వారు తీవ్రంగా ఖండించారు.దాడిలో మృతి చెందిన వారికీ తన సంతాపాన్ని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని అల్లాను మన స్పూర్తిగా ప్రార్థిస్తునన్నారు. దాడికి పాల్పడిన వారికీ తగిన బుద్ధి చెప్పేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన కూచిపూడి బాల నృత్య కళాకారిణులను సత్కరించిన చిల్లపల్లి



**మంగళగిరి ఏప్రిల్ 24:-** భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన "కూచిపూడి కళా వైభవం" కార్యక్రమంలో మంగళగిరి కి చెందిన శ్రీ నటరాజ నృత్యాలయం అధినేత్రి నాట్యాచారిణి కుమారి బట్టు తిరుమల కళ్యాణి మార్గదర్శకంలో శిక్షణ పొందిన శిష్యులు కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం గర్వకారణం.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు చిన్నారులను హృదయపూర్వకంగా అభినందిస్తూ మాట్లాడుతూ...ఈ అసాధారణ విజయాన్ని సాధించిన బాల నృత్య కళాకారిణులు సదా గుర్తుండిపోయేలా ఉన్నారు. ఇది కేవలం ఒక నాట్యసాధన కాదుబీ ఇది మన భారతీయ పాఠశాల సంస్కృతి, గురుపరంపర, మరియు అంకితభావానికి నిదర్శనం. ఈ చిన్నారులు భారతీయ నాట్యకళను అంతర్జాతీయ వేదికపై ప్రాతినిధ్యం వహించగలిగారు. భవిష్యత్తులో మరిన్ని కళా ప్రదర్శనలతో దేశ గౌరవాన్ని మరింత పెంచుతారని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని హర్షం వ్యక్తం చేశారు.

## జమ్మూ కాశ్మీర్లో ఉగ్రదాడులలో ప్రాణాలు కోల్పోయిన వారికి శాంతియుత నిరసన

● జనసేన జిల్లా నాయకులు జీవీ రమణ



**కడప ఏప్రిల్ 24:-** జమ్మూ కాశ్మీర్లో పహల్ గ్రామంలో జరిగిన అమానుషంగా ఉగ్రదాడిని ఖండిస్తున్నామని ఇది పిరికిపందల చర్య అని జనసేన నాయకులు జీవీ రమణ తెలిపారు. పవన్ కళ్యాణ్ జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులు నిరసన కార్యక్రమాలు చేపట్టమన్నారు. ఈ నిరసనల్లో భాగంగా గురువారం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఉగ్ర దాడిలో చనిపోయిన వారికి సంతాప దినాలు భాగంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా నాయకులు జివి రమణ మాట్లాడుతూ అమాయకులైన పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను వేటాడి మట్టు పెట్టాలని కేంద్రాన్ని కోరారు ఉగ్రదాడులలో ప్రాణాలు కోల్పోయిన వారికి శాంతియుతంగా నిలిచిన ప్రకటించారు. దేశంలో అశాంతిని సృష్టించాలని ఉద్దేశంతో అమాయక పర్యాటకులపై జరిపిన ఈ దాడి మానవత్వం పై జరిగిన దాడిగా భావించాలన్నారు. ఈ దారుణ ఘటన మనం ఊహించని విధంగా కుటుంబాల హృదయాలను కలిసి వేసిందన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని దేశాన్ని గర్వపడేలా చేసి ప్రజాస్వామ్య విలువల కోసం శాంతి కోసం జనసేన పోరాడుతుందన్నారు. ఈ దేశాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు యువకులు మేల్కొని ఈ ఉగ్ర శక్తులకు ఎదురుగా నిలవాలని జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రవీంద్రబాబు, బలిశెట్టి సాయి, గజ్జల సాయి, ఉంగరాల విజయ్, ఆకుల గోపి, తోటా సుమన్, భరత్, ఉపేంద్ర, బాలాజీ, వినయ్, తేజ,బాబు, లోహి, రాజా తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ పెట్రోల్ వినియోగంతో కష్టాలు

● నిన్న కల్తీ పాలు.. నేడు కల్తీ పెట్రోల్ ● సర్వం కల్తీమయం

● మామూళ్ల మత్తులో కల్తీ నిరోధక శాఖ అధికారులు



**ఉరవకొండ ఏప్రిల్ 24: -** అనంతపురం జిల్లాలో ఓవైపు కల్తిపాల విక్రయం, మరోవైపు కల్తీ పెట్రోల్ విక్రయాలతో వినియోగదారులు అష్ట కష్టాలు పాలవుతున్నారు. ఆ శాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో జోగుతున్నారనే విమర్శలు జిల్లా వ్యాప్తంగా వెళ్ళు వెతుతున్నాయి. రెండు నెలల క్రితం అనంతపురం జిల్లా బండమీద పల్లి గ్రామ కేంద్రంగా ఓ ముఠా కల్తీ పాలు విక్రయించి వినియోగదారులను అనారోగ్యం పాలు చేసిన సంగతులు తెలిసిందే. ఇది ఇలా ఉండగా రెండు రోజుల క్రితం రాయదుర్గం నియోజకవర్గం మారంపల్లి గ్రామానికి చెందిన రంగస్వామి అనే ఉపాధి కూలి కొనుగోలు చేసిన పెట్రోలు పూర్తిగా కల్తీమయమైంది. వివరాలు ఇలా ఉన్నాయి మారంపల్లి గ్రామానికి చెందిన రంగస్వామి అనే ఉపాధి కూలీ తన ద్విచక్ర వాహనంలోకి రూ 110 రూపాయల పెట్రోలు నింపుకున్నారు. అంతేకాకుండా మరో రెండు వందల పది రూపాయలు చెల్లించి ఓ వాటర్ బాటిల్ లో ముందస్తు జాగ్రత్త కోసం నింపుకున్నారు. కొద్దిసేపటికి బాటిల్లోని పెట్రోలు రంగు మారింది. రంగు మారిన పెట్రోలు కల్తీ దని ఉపాధి కూలి నిర్ధారించుకున్నారు. స్వచ్ఛమైన పెట్రోలు రంగు ఎలా మారుతుంది. కల్తీ చేయడం వల్లే అది పూర్తిగా రంగు మారింది. దీంతో ఆయన కల్తీ నిరోధక శాఖ అధికారుల దృష్టికి తెచ్చారు. అయితే అధికారులు తగు విధంగా స్పందించలేదు. చూసి చూడనట్టుగా వారు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కల్తీ పెట్రోల్ వినియోగించడం వల్ల తరచూ ఇంజన్ ట్రబుల్ ఇస్తోంది. అలాగే ప్రతిసారి ఏదో ఒక మరమ్మతుకు నోచుకుంటుంది.- ఒకవైపు కల్తీ పాలు సేవించి వినియోగదారులు చిన్న పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు. మరోవైపు కల్తీ పెట్రోల్ వినియోగిస్తున్న పెట్రోలు వాహనాలు తరచూ మరమ్మతుకు గురవుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాయదుర్గం మండలం కొన్ని పెట్రోల్ బంకుల్లో కల్తీ పెట్రోల్కు కేరాఫ్ గా నిలుస్తూ ఉందని విమర్శలు ఉన్నాయి. జిల్లా కల్తీ నిరోధక శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి పెట్రోల్ బంకుల పై మెరుపు దాడులు నిర్వహించాలని వినియోగదారులు కోరుతున్నారు.

## పొలం దారి సమస్య పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాలి: సిపిఎం పార్టీ



**రామాపురం ఏప్రిల్ 24:-** రామాపురం మండలం రాచపల్లి గ్రామం లో ఎద్దుల మల్లయ్య పొలానికి దారి సమస్య పరిష్కారం చూపని అధికారుల పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎ. రామాంజులు, మండల రెవెన్యూ అధికారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలసి వినతిపత్రం ఇచ్చారు.గురువారం స్థానిక రెవిన్యూ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ రాచపల్లి గ్రామం సర్వే నంబర్ 19/10 నందు ఎద్దుల మల్లయ్య మరి కొంతమంది రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండగా రోడ్ కు మొదటి వరుసలో ఉన్న జబ్బార్ భాషకు చెందిన డికేటి భూమి లో గుండా దారి ఉండేదని, ఆ దారి లో నుండే ఇతర రైతులు తమ పొలాలకు వెళ్తుండేవారని తెలిపారు. జబ్బార్ బాషా డీకేటి భూమి ని కొనుగోలు చేసిన పుల్లగూర. రవిశంకర్ చుట్టూ పెన్సింగ్ వేసి రైతులకు దారి లేకుండా చేసి ఇబ్బందులకు గురి చేస్తుంటే , రైతులు అనేక పర్యాయాలు రెవిన్యూ అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని పదే పదే ఆఫీస్ కు తిప్పుకుంటున్నారని తెలిపారు. డీకేటి భూమి కొనడం నేరమని, ఉద్దేశ్యపూర్వకుండా దారి ఇవ్వకుండా పెన్సింగ్ వేసిన రవి కుమార్ పట్ల వి ఆర్ ఓ, సర్వేయర్ లు తూ తూ మంత్రంగ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు తప్ప రైతులకు దారి సమస్య చూపకుండా రవి శంకర్ పట్ల ఉదా శీనత చూపుతూ రైతులను ఇక్కట్లకు గురి చేస్తున్నారని వారి మీద సమగ్ర విచారణ జరపి చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని లేదా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం శాఖ కార్యదర్శి కె. నాగబసి రెడ్డి , ఈశ్వరయ్య రైతులు నాగరాజు మల్లయ్య నారాయణ పాల్గొన్నారు.

## కే కందుల వారి పల్లిలో సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు కూడా చైర్మన్ ముక్కారూపనంద రెడ్డిలు



**ఓబులవారిపల్లి ఏప్రిల్ 24 :-** రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని కే కందుల వారి పల్లి గ్రామస్తుల అభ్యర్థుల మేరకు విద్యుత్ సబ్స్టేషన్ మంజూరు చేయించడం జరిగిందని గురువారం ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్ కడప కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి ఆయన సతీమణి వరలక్ష్మి లు సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ప్రజలు ఉద్దేశించి వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రైతులకు పెద్దపీట వేసి రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు ఎక్కడ విద్యుత్ సరఫరా రైతులందరికీ సరిపడా విద్యుత్ రాకపోవడంతో లోడు తక్కువై ఉండడంతో విద్యుత్ సబ్స్టేషన్ మంజూరు చేయించడం జరిగిందని రూపానంద రెడ్డి తెలిపారు ఇలాగే రైల్వే కోడూరులో అనేక ప్రాంతాలలో విద్యుత్ సబ్స్టేషన్ మంజూరయ్యాయి అన్నారు ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా ఎప్పటికప్పుడు పరిష్కారం మార్గాలు చూపుతూ ప్రజలకు అధికారులు అందుబాటులో ఉన్నారని ప్రజల అవసరాలు మేరకు మన రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి కేకలు వారి పల్లి కూటమి నాయకులు తదితరులు అధికారులుపాల్గొన్నారు

## సోషలిస్ట్ విప్లవం జయప్రదంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

● భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆలిండియా జనరల్ సెక్రెటరీ బిరెన్ దేక




**ఉరవకొండ ఏప్రిల్ 24:-**భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభ కదిరి పట్టణంలో ఠాగూర్ హాల్లో నిర్వహించడం జరిగింది ఆర్ సి పి ఐ జాతీయ కార్యదర్శి బేరిన్ దేకా మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి బిజెపి మతోన్మాద పార్టీ నిత్య నిరంతరం ప్రజా సమస్యలను పక్కనపెట్టి దేశంలోని నియంత పాలనకు చరమగీతం పాడాలని దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న సందర్భంలో ఈ రాష్ట్ర మహాసభ జరగడం చాలా పరిణామం దేశంలో బిజెపి ప్రభుత్వం వక్ఫుర్డ్ బిల్లును సవరణ చేస్తూ దేశ ప్రజలను గురిచేస్తూ నిన్నటి దినం జరిగినటువంటి యాత్రికుల సంఘటన చూస్తే ఎన్నికల కోసం బిజెపి ఎంతటికైనా తెగించడానికి సిద్ధమని తేటతెల్లమైంది ఇలాంటి పరిస్థితులన్నిటిని దేశ ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో సోషలిజమే అంతిమ లక్ష్యమని ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది నూతన మొదట రాష్ట్ర కమిటీ 11 మందితో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ బ రాష్ట్ర కార్యదర్శిగా రంబాల సతీష్ గారిని ఎన్నుకోవడం జరిగింది ఆర్ సి పి ఐ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా శివకోటి రాజు యం మంగ ఎం నాగమణి కె.వి.రెడ్డి బి.బాలకృష్ణ బి.సుజాత డి. నాగన్న కే.సుగుణమ్మ జి. రమణయ్య డి.అరుణ్ కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా వీరందరినీ ఎన్నుకోవడం జరిగింది.

## తీవ్రవాదులకు తగిన శిక్ష పడాల్సిందే: రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి



**రాయచోటి ఏప్రిల్ 24:-** కాశ్మీర్లో జరిగినటువంటి దుర్మార్గమైన చర్య కరెక్ట్ కాదని అన్నమయ్య జిల్లాలో సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుంగిమల రంగారెడ్డి ఖండించడం జరిగింది ఇటువంటి దుర్మార్గులను ఏ విధంగా వారు చేశారు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కోర్టు గాని వారికి అదే శిక్ష విధిస్తే బాగుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మన ఇండియాకు తగినంత నల్లగాలు సేకరించి మన ఇండియాను కాపాడాలని ఆయన ప్రభుత్వానికి తెలియజేశారు ఈ విషయాన్ని ఇంతటితో వదిలేస్తే ఇటువంటి ఉగ్రవాదులు మరి మీ అంతమందు ఇటువంటి దుర్మార్గమైన పనులు చేస్తారని ఆయన ఈ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు



## పోరెడ్డి సుజాత ఫౌండేషన్ సేవలు నిరంతరాయంగా కొనసాగిస్తాం

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 24:-** పోరెడ్డి సుజాత ఫౌండేషన్ సేవలు నిరంతరాయంగా కొనసాగిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు పోరెడ్డి సందీప్ రెడ్డి, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి తెలిపారు. పోరెడ్డి సుజాత నాలుగవ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని రిజిస్టర్ కార్యాలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరెడ్డి సుజాత ఫౌండేషన్ పేరుతో తాము ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ తండ్రి, ఫౌండేషన్ ఛైర్మన్ పోరెడ్డి నరసింహారెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఫౌండేషన్ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి సుజాత ఫౌండేషన్ సభ్యులు గోనా ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## నిఖా వేడుకలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ఏప్రిల్ 24 :-** రాయచోటి పట్టణం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో గురువారం రోజు జరిగిన రాయచోటి పట్టణం బస్టాండ్ రోడ్ వాస్తవ్యులు హకీమ్ బుక్ స్టాల్ యజమాని కత్వాల్ షేక్ అబ్దుల్ సలీం గారి కుమార్తె నూర్ - ఏ - ఐన్ వెడ్స్ షేక్ మహమ్మద్ అలీ నిఖా వేడుకలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధి కూలికి పాముకాటు తప్పిన ప్రాణాపాయం

- పని ప్రదేశంలో కనీస వసతులు కరువు
- భయం భయంతో ఉపాధి కూలీలు



**బొమ్మనహాల్ ఏప్రిల్ 24:-** మండలంలోని గోనేహాల్ గ్రామంలో జాతీయ గ్రామీణ పథకం కింద ఉపాధి పనులకు వెళ్లి నాగవేణి భర్త హనుమంతుకు,కూలికి పాము కాటు వేసి ప్రాణాపాయం తప్పిన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది.వివరాల మేరకు గ్రామానికి చెందిన నాగవేణి మరియు వారి భర్త హనుమంతు ఇద్దరు కలిసి,ప్రభుత్వం పెట్టిన ఉపాధి పనులకు వెళ్ళరు,కాలువ పనులు చేస్తుండగా పని ప్రదేశంలో విష పాము కాటు వేసింది. స్థానికులు వెంటనే కనేకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు.అయితే ఇలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కూలీలకు ప్రథమ చికిత్స సంబంధించిన కిడ్స్ పంపిణీ చేయాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు,సమాచారం తెలుసుకున్న ఎంపీడీవో విజయభాస్కర్,ఈఓపిఆర్డి దాస్ గ్రామానికి వెళ్లి బాధితురాలను పరామర్శించారు.ఉపాధి పనులు చేస్తుండగా సమయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులు తెలిపారు,

## వైకుంఠం శశికళను పరామర్శించిన నాయకులు

**ఆలూరు ఏప్రిల్ 24:-** హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైకుంఠం మల్లికార్జున సతీమణి వైకుంఠం శశికళ ను పలువురు నాయకులు పరామర్శించారు. గురువారం హైదరాబాదు కిమ్స్ ఆస్పత్రిలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి, మరియు మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి వైస్సార్సీపీ నాయకులు జనార్ధన్ తదితరులు ఆస్పత్రికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# ఉగ్రవాదుల ఏరివేతకు కాశ్మీర్‌ను జల్లెడ పట్టాలి !

పర్యాటక స్వర్గధామం అయిన జమ్మూ కాశ్మీర్‌లో నరమేథం సృష్టించడం ద్వారా అక్కడ సాధారణ పరిస్థితులు రాకుండా...సామాన్య జనం అక్కడ లేకుండా..ముఖ్యంగా హిందువులను లేకుండా చేయాలన్న ముస్లిం ఉగ్రవాదుల కుట్రలో భాగమే తాజా నరమేధానికి నిదర్శనం. 370 ఆర్టికల్ రద్దు తరవాత కాశ్మీర్ అభివృద్ధి చెంది, పర్యాటకంగా పునరుత్తేజం పొందడాన్ని ఉగ్రవాదులు, వారికి సహకరిస్తున్న పాక్ జీర్ణించుకోవడం లేదు. ఈ దాడిని ముందే పసిగట్టడంలో కూడా భద్రతాబలగాలు విఫలం అయ్యారు. ఇకపోతే ఇదొక అనుభవంగా, గుణపాఠంగా కాశ్మీర్‌ను మొత్తం మిలిటరీకి అప్పగించాలి. శ్రీలంకలో ఈలం అన్నది లేకుండా చేసేందుకు సైనిక చర్య చేపట్టి విజయం సాధించారు. అనేక దేశాల్లో ఇలాంటి ఆపరేషన్లు జరిగాయి. ఇప్పుడు కాశ్మీర్‌లో జల్లెడ్ పట్టాలి. అణువణువు పరిశీలించాలి.. అక్కడి స్థానికులను రక్షిస్తూనే... కొత్తగా వస్తున్న వారిపై నిఘా పెంచాలి. జల్లెలడ పట్టాలి. లెఫ్ట్ తీవ్రవాదం కన్నా ఇస్లామిక్ తీవ్రవాదం చాలా ప్రమాదకరం. మావోయిస్టులను ఏరివేసే పనిని పక్కన పెట్టి కాశ్మీర్‌లో ఇస్లామిక్ తీవ్రవాదులను ఏరివేసే కార్యక్రమాలను ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో పాక్‌తో సరిహద్దుల్లో భద్రత పటిష్టం చేయాలి. అలాగే ఆక్రమిత కాశ్మీర్‌లో నరమేథానికి శిక్షణ ఇస్తున్న శిబిరాలను లేపేయాలి. అవసరమైతే పాక్ ఆక్మిత కాశ్మీర్‌ను విలీనం చేసుకోవాలి. అందుకు కార్యాచరణ సిద్దం చేయాలి. భారత్ అంటే బలమేమిటో సత్తా చాటి పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలి. మాటలతో పాక్ దారికి రాదు. దానికి గట్టిగా ఉద్ది చెప్పేందుకు సైనిక చర్యకు దిగాలి. 2008లో ముంబై దాడి తర్వాత సివిలియన్లపై జరిగిన రెండో అతిపెద్ద ఉగ్రదాడి ఇదే. జమ్మూ కాశ్మీర్ ప్రాంతం పాకిస్తానీ తీవ్రవాదులకు ఇంకా నిలయంగానే ఉందని ఈ సంఘటన చెపుతున్నది. ఉగ్రసంస్థ మతపరమైన లక్ష్యాలను సాధించడానికి లేదా ఒక నిర్దిష్ట మత సమూహానికి వ్యతిరేకంగా దాడులు నిర్వహిస్తోంది. ప్రస్తుతం జరిగిన సంఘటన ఈ రకమైనదే. తహావూర్ హుస్సేన్ రాణాను అమెరికా భారత్‌కు అప్పగించిన తర్వాత దేశంలో ఉగ్రవాద చర్యలు జరిగే అవకాశం ఉందనే సమాచారం కేంద్ర ఇంటెలిజెన్స్ సంస్థ ముందుగానే తెలిపింది. అయితే, కేంద్రం, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం సున్నిత పర్యాటక ప్రాంతమైన జమ్మూలో ముందుగానే కేంద్ర, రాష్ట్ర బలగాలను అప్రమత్తం చేయడంలో కొంత విఫలమైనట్టు ఒప్పుకోవాలి. ఇప్పటికైనా పర్యాటకులకు ఆటంకం లేకుండా నిరంతర గస్తీని పెంచాలి. బలగాలను ప్రతి గ్రామంలోనూ మొహరించాలి. ప్రపంచంలో ఇస్లామిక్ ఉగ్రవాదం భయంకరమైనదిగా నరరమేథం సృష్టిస్తోంది. దీనిని ప్రపంచ ముస్లింలు కూడా తీవ్రంగా వ్యతిరేకించాలే చర్యలకు పూనుకోవాలి. జమ్మూకాశ్మీర్లో మతపరమైన లక్ష్యాలు సాధించేందుకు ఉగ్రదాడులు జరుగుతున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్ట్ గ్రూపులు అయిన లష్కర్ -ఏ -తోయిబా, జైష్ -ఏ -మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలు ఈ దాడులు చేస్తున్నాయి. వీరిని ఏరివేసేందుకు ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదు. ఎంత కఠినమైన పనయినా వీరిని కలుపు మొక్కల్లా ఏరిపారేయాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వానికి ఉగ్రవాదాన్ని అణచివేసే శక్తి లేకుపోవడం వల్ల కేంద్ర మిలిటరీ వ్యవస్థ జమ్మూకాశ్మీర్ ప్రాంతాన్ని తమ అధీనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. పాక్ తన కుయుక్తులను కేవలం ఉగ్రదాడులకే ఉపయోగిస్తోంది. పాక్‌ను ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మడం కాదు...దానిని అన్ని రకాలుగా నిర్వీర్యం చేయాలి. ఇప్పటికే అనేక మారణహోమాలు సాగాయి. ఇలాగే మిన్నకుంటే మరిన్ని దాడులు జరుగుతాయి. భారత్‌పై కన్నేస్తే అంతే సంగతులు అన్నట్లుగా పరిస్థితులు మారాలి. ఇజ్రాయిల్ తరహా శిక్షణతో సైన్యాన్ని రాటుదేలించాలి. పాక్‌ను ప్రపంచంతో వేరు చేసే అన్ని చర్యలు తీసుకోవాలి. అలాగే భారత్ నుంచి ఎలాంటి సాయం అందకుండా చూడాలి. ఈ క్రమంలో ఇలాంటి టెర్రరిస్టుల దాడులను తీవ్రంగా తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉంది. తాజా దాడిలో ప్రత్యేకంగా హిందూవర్గంవారిని గుర్తించి మరీ కాల్పులు జరపడం అందరూ ఆలోచించా ల్సిన విషయం. పహల్గాంలో జరిగిన సంఘటనలో బాధితుల ముందు తీవ్రవాదులు చేసిన వ్యాఖ్యలు అత్యంత అమానవీయమైనవి. దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు వారి వ్యాఖ్యల్లో కనిపిస్తున్నాయి. గత మూడేళ్లుగా కాశ్మీర్ పర్యాటక రంగం పుంజుకుంది. కాశ్మీరీలకు ఉపాధి అవకాశాలు బాగా పెరిగాయి. ఈ తీవ్రవాదులు చేసిన మతాధార మారణకాండ..పుంజుకుంటున్న కాశ్మీర్ ఆర్థిక పరిస్థితిని తిరిగి దెబ్బతీసే అవకాశం ఉంది. అలాగే కాశ్మీర్ పర్యాటక రంగం మళ్లీ దెబ్బతింటే, అది కాశ్మీరీల ఉపాధిపైన తీవ్రమైన ప్రభావం చూపనుంది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న కొన్ని చర్యలు సమర్థనీయమైనవే. పాక్ పౌరులకు భారత్‌లోకి నో ఎంట్రీ సార్క్ వీసాలన్నీ రద్దుచేయడాన్ని స్వాగితించాల్సిందే. 28మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చడమే కాకుండా ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారు లేదా, ఆ దేశంతో సంబంధాలున్న స్థానిక ఉగ్రవాదులుగా నిర్ధారణ అయిన నేపథ్యంలో భారత్ ఈ దాడిని తీవ్రంగా పరిగణించింది. సౌదీ అరేబియా పర్యటనను అర్ధంతరంగా కుదించుకుని బుధవారం ఉదయం భారత్ తిరిగివచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఉదయంనుంచి కశ్మీర్‌లో పరిస్థితిపైన ఎడతెరిపి లేకుండా కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సాయంత్రం ప్రధాని మోడీ అధ్యక్షతన అత్యవసరంగా సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సంచలన నిర్ణయాలు తీసుకొంది. సార్క్ ఒడంబడికలో భాగంగా సభ్యదేశమైన పాకిస్థాన్ పౌరులకు జారీచేసిన వీసాలన్నిటినీ రద్దు చేస్తున్నట్లు, ఈ వీసాలున్న పాకిస్థాన్ పౌరులు 48గంటల్లోగా భారత్‌ను వదిలి వెళ్లాలని, ఆ దేశ పౌరులను దేశంలోకి అనుమతించేది లేదని విదేశాంగ శాఖ ప్రకటించింది. ఇప్పటికే సరిహద్దు దాటిన పాక్ పౌరులు మే 1లోగా తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటారీ వాఘా వద్ద ఇరుదేశాల సరిహద్దుల్లో ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టునుసైతం తక్షణం మూసి వేయాలని నిర్ణయించింది. పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతును నిలిపివేసే దాకా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపి వేయాలని కూడా సమావేశం నిర్ణయించింది. 1960లో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం సింధు నదితో పాటుగా దాని ఉపనదుల ద్వారా పాక్‌లోని లక్షలాది ఎకరాలకు సాగు నీటితో పాటు పలు ప్రాంతాలకు తాగు నీరు లభిస్తుంది. మన దేశంలోని పాక్ దౌత్య కార్యాలయంలో ఉన్న రక్షణ లేదా, మిలిటరీ సలహాదారులను వెనక్కి పంపించి వేయాలని నిర్ణయించింది. అలాగే పాక్‌లోని మన దౌత్యకార్యాలయంలో ఉన్న ఈ సలహాదారులను కూడా వెనక్కి పిలిపిస్తారు. మే 1నుంచి మొత్తంమీద ఇరు దేశాల హైకమిషన్ కార్యాలయాల్లో సిబ్బందిని ఇప్పుడున్న 55నుంచి 30 కి కుదించాలని నిర్ణయించారు. ఇవ చేస్తూనే కాశ్మీర్‌ను మిలిటరీ కేంద్రంగా మార్చాలి. అక్కడ నిరంతర నిఘా పెంచాలి. ఉగ్రవాదుల ఏరివేతకు జల్లెడ పట్టాలి.



# ట్రంప్ నిర్ణయానికి కోర్టులో చుక్కెదురు

- స్వల్ప కారణాలతో విద్యార్థుల వీసాల రద్దు
- వాటిని పునరుద్ధరిస్తూ న్యాయస్థానం ఆదేశాలు

**వాషింగ్టన్,ఏప్రిల్24:** వీసాల రద్దుతో ఇబ్బంది పడ్డ భారత్ విద్యార్థులకు ఊరట దక్కింది. వీరితో పాటు పలుదేశాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అమెరికాలో ట్రంప్ కార్యవర్గం 133 మంది విద్యార్థులకు నిలిపేసిన ఎస్ఈవీఐఎస్ అంటే స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను న్యాయస్థానం పునరుద్ధరించింది. దీనిలో అధిక మంది భారత్‌కు చెందినవారున్నారు. అమెరికా విదేశాంగశాఖ వీరి వీసాలను రద్దు చేయడంతోపాటు ఎస్ఈవీఐఎస్‌ను టెర్మినేట్ చేయడంపై వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అమెరికాలో చాలామంది భారతీయులు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ అంటే ఓటిపి కింద ఉన్నారు. దీంతో వారికి తాత్కాలికంగా పనిచేసే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా స్టెమ్ సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్ చేసిన వారికి ఈ అవకాశం లభిస్తుంది. దాదాపు 36 నెలల పాటు– అక్కడ పని చేయవచ్చు. ఈ సమయాన్ని వారు హెచ్–1బీ వర్క్ వీసా వంటివి సాధించేందుకు వారధిగా వాడుకొంటారు. ఓపీటీ– స్టేటస్ పోతే అమెరికాలో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. మరోవైపు అక్కడి ప్రభుత్వ ఏజెన్సీల వాదన భిన్నంగా ఉంది. ఈ విద్యార్థులు పలు సందర్భాల్లో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దృష్టిలోపడ్డారని చెబుతున్నాయి. ఈనేపథ్యంలో తాము తాత్కాలికంగా అడ్డుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విద్యార్థులకు ఎటువంటి నేర చరిత్ర లేదు. ఇక ఇమిగ్రేషన్ లాయర్లు మాత్రం ప్రభుత్వ నిర్ణయం సరికాదని పేర్కొం టున్నారు. విద్యార్థులు ఏ తీవ్ర నేరాలు చేయకపోయినా.. వారి లీగల్ స్టేటస్‌లను తొలగిం చారన్నారు.తాజాగా ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే విద్యార్థి వీసాలను రద్దు చేస్తున్నారని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది. ఒక విద్యార్థిపై గృహహింస కేసు నమోదైందని వీసా రద్దు చేశారు. తాజాగా రద్దయిన 327 మందిలో కేవలం ఇద్దరు మాత్రమే స్వల్ప రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అసలు అమెరికా విదేశాంగ శాఖ వీసాలను రద్దు చేయడానికి సరైన నిబంధనలు కూడా లేవని లాయర్లు పేర్కొంటు–న్నారు. 'క్యాచ్ అండ్ రివోక్' పేరిట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో విద్యార్థి వీసా ఉన్నవారి పరిస్థితిని ఏఐ టూల్స్‌తో సమీక్షిస్తారు. చివరికి వారి సోషల్ మీడియాను కూడా పరిశీలిస్తారు. ఈ ప్రోగ్రామ్ కింద దాదాపు 300 మంది విద్యార్థుల వీసాలు రద్దయ్యాయి. వీరిలో సగం మంది భారతీయులు, చైనీయులు, నేపాలీలు, దక్షిణ కొరియా, బంగ్లాదేశ్ వాసులున్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో తిరకాసులు

- రైతులను నిండా ముంచుతున్న మిల్లర్లు

**ఖమ్మం,ఏప్రిల్24:** జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల తరుగు విషయంలో కొందరు మిల్లర్లు వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారుతుంది. రైతుల నుంచి ధాన్యం సేకరణ సమయంలో ఎలాంటి తరుగు తీయొద్దని మంత్రులు, కలెక్టర్లసహా అధికారులు స్పష్టంగా చెబుతున్నా మిల్లర్లు పట్టించుకోవడం లేదు. రెండు, మూడు రోజులుగా క్వింటాకు 4 నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తేనే ధాన్యం కొనుగోలు చేస్తామని, మిల్లు దగ్గరకు లోడ్ వచ్చినా తరుగు తీస్తేనే అన్‌లోడ్ చేసుకునేందుకు ఒప్పుకుంటామని మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా మిల్లర్లకు భయం కలగడం లేదు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఖమ్మం జిల్లాలో ఈ సీజన్ లో 1.85 లక్షల టన్నుల సన్న ధాన్యం, 73 వేల టన్నుల దొడ్డు రకం ధాన్యం కలిపి మొత్తం 2.58 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 1,317 మంది రైతుల నుంచి రూ. 24.66 కోట్ల విలువైన 10,628.760 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో 8,900 టన్నుల సన్న రకం ధాన్యం కాగా, మిగతాది దొడ్డు రకం ధాన్యమని అధికారులు చెబుతున్నారు. రైస్ మిల్లుల దగ్గర, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు లేకుండా పర్యవేక్షణ జరుపుతున్నామని ఒకవైపు ఆఫీసర్లు చెబుతున్నా, తరుగు తీస్తేనే కాంటాలు వేస్తున్నారని రైతులు వాపోతున్నారు. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని తరలించేందుకు సరైన సమయంలో లారీలు అందుబాటులో ఉండడం లేదు.మరికొన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు అందుబాటులో లేని కారణంగా ఇప్పటి వరకు కాంటాలు ప్రారంభం కాలేదు. కారేపల్లి మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో మాదారం, సొసైటీ– ఆధ్వర్యంలో విశ్వనాథపల్లి,



సీతారాంపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు– చేశారు. విశ్వనాథపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రానికి కొందరు రైతులు మూడు రోజుల కిందనే ధాన్యం తీసుకొచ్చారు. బస్తాలు లేకపోవడంతో నిర్వాహకులు కొనుగోలు ప్రారంభించలేదు. కారేపల్లి సొసైటీ– సిబ్బంది 20 రోజుల కిందనే జిల్లా సివిల్ స్లపై అధికారికి బస్తాలు కావాలని ఇండెంట్ కూడా పెట్టారు. ఇప్పటి వరకు బస్తాలు రాలేదు. గన్నీ బస్తాల కొరతతో కొనుగోలు ప్రారంభించకపోవడంతో కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇకపోతే కొనుగోలు కేంద్రాల్లో తరుగు విషయంలో మిల్లర్లు ఇబ్బంది పెడుతుండడంతో బాధిత రైతులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు మిల్లర్లు కూడా తమ పరిస్థితిని సమర్థించుకుంటున్నారు. తాము క్వింటాకు 67 కిలోల బియ్యాన్ని లేవీగా ఇవ్వాల్సి ఉంటుందని, ఈ సీజన్ లో పండిన ధాన్యాన్ని మర ఆడిస్తే 60 కిలోలు మాత్రం బియ్యం వస్తున్నాయని చెబుతున్నారు. ఎక్కువ వేడి కారణంగా బియ్యం నూకగా మారడంతో తాము నష్టపోతున్నామని, ధాన్యం తరుగు తీస్తేనే తమకు గిట్టుబాటు– అవుతుందని అంటున్నారు. ఒకవైపు అకాల వర్షాలతో ఎప్పుడు వాన కురుస్తుందోనన్న భయం ఉండగా, కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని తరలించకపోవడంతో వాటిపై పట్టాలు కప్పి అక్కడే నిల్వ ఉంచారు.



# అమెరికాలోనూ కౌలు రైతులకు సమస్యలే

భారత దేశంలోను, అమెరికాలోను కౌలు రైతుల చట్టాలు, సమస్యలు, భూకామందుల దోపిడీ దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. అమెరికాలోని వ్యవసాయ కుటుంబాల మొత్తం జనాభా 2 శాతం మాత్రం ఉంటే, భారత దేశంలో 68% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ, పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్న వ్యవసాయ వ్యత్యాసం ఇదే. ఉద్యమాలు లేదా వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యల ఫలితంగా పాలక ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, కౌలుదారీ చట్టాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు కౌలుదారీ చట్టాలు చేశాయి. 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1956లో చేసిన ఆంధ్రా కౌలుదారీ చట్టం, 2011లో అధీకృత కౌలుదారీ చట్టం, 2019లో వైసిపి ప్రభుత్వం తెచ్చిన పంట సాగుదార్ల రక్షణ చట్టం మొదలైనవి రైతాంగ ఉద్యమాల ఫలితంగా వచ్చినవే. ఈ అన్ని చట్టాలలోనూ కౌలు ఒప్పందం ఉండాలని, సంస్థాగత రుణాలు, పంట నష్టపరిహారాలు పొందటానికి భూయజమాని అనుమతి ఉండాలని పేర్కొన్నాయి. ఆ విధంగా కౌలుదారీ చట్టాలు అలంకారప్రాయంగా మారాయి. అమెరికాలోనూ కౌలు చట్టాలు ఈ విధంగానే ఉన్నాయి.అమెరికా వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 2017లో 90 కోట్ల ఎకరాల సాగు భూమి ఉంటే, 2024 నాటికి 87 కోట్ల, 60 లక్షలకు తగ్గిందని, తగ్గుదల 3 శాతమని ఎకనమిక్స్ రీసెర్చ్ సర్వీసు ద్వారా తెలియచేయబడింది. 2017 వ్యవసాయ కమతాలు 20 లక్షల 40 వేలు ఉండగా, 2022 నాటికి 20 లక్షల 3 వేలకు తగ్గాయి. 2000 సంవత్సరంలో అమెరికాలో సగటు కమతం భూమి 442 ఎకరాలు కాగా, 2022 నాటికి 441 ఎకరాలకు పెరిగింది. అమెరికాలో 50 ఎకరాల కన్నా తక్కువ భూమి కలిగిన చిన్నకమతాలు 6 లక్షల, 71 వేలు ఉన్నాయి. ఈ కమతాలు సంఖ్య తగ్గటం, మధ్యస్థ భూకమతాలు కూడా తగ్గటం వలన 2 వేల ఎకరాల కన్నా ఎక్కువ భూ విస్తీర్ణం కలిగిన కమతాలు పెరిగి సగటు కమతం భూ విస్తీర్ణం పెరిగింది. సంవత్సరానికి 3 లక్షల 50 వేల డాలర్ల కన్నా తక్కువ ఆదాయం వచ్చిన కమతాలను చిన్న కమతాలు అంటారు. ఇవి మొత్తం కమతాల్లో 86% గా (10 లక్షల 72 వేలు) ఉన్నాయి. సంవత్సరానికి 10 లక్షల డాలర్ల కన్నా ఎక్కువ ఆదాయం పొందే వాటిని పెద్ద కమతాలు అంటారు. మొత్తం కమతాల్లో ఇవి 4%గా ఉన్నాయి. వీటి మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో 48 శాతంగా ఉంది. అమెరికాలో వ్యవసాయ భూమి ఎక్కువ భాగం (సుమారు 60 లేక 70%) వ్యక్తిగత లేదా కుటుంబ కమతాలుగా ఉంది. 2014 లో ఒక సర్వే ప్రకారం 96% కమతాలు కుటుంబ యాజమాన్యంలో ఉన్నాయి. ఇవి 52 కోట్ల, 80 లక్షల ఎకరాలు కలిగి ఉన్నాయి.అమెరికాలో కౌలు సేద్యం కీలక పాత్ర పోషిస్తున్నది. మొత్తం రైతుల్లో 28% అంటే 5 లక్షల, 70 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. సేద్యంలో, ఉత్పత్తిలో కౌలు రైతులు ముఖ్య భూమిక వహిస్తున్నారు. మొత్తం వ్యవసాయ భూమిలో 40 శాతం (35 కోట్ల, 30 లక్షల ఎకరాలు) కౌలు రైతులు సేద్యం చేస్తున్నారు. ఇందులో 80 శాతం ఎటువంటి వ్యవసాయం చేయని భూకామందుల భూములే ఉన్నాయి. భారత దేశంలో లాగానే అమెరికాలో కూడా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, పంట రుణాలు కౌలు రైతులకు అందటం లేదు.



# అంపైర్ల తప్పిదంతోనే కిషన్ ఔట్..

ఉప్పల్ మైదానం వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. వారం వ్యవధిలో రెండోసారి ముంబైపై సన్ ఓడిపోయింది. ఈ రెండుసార్లు బ్యాటింగ్ వైఫల్యంతోనే ఆరెంజ్ ఆర్మీ ఓటమి మూటగట్టుకుంది. ఇక ఈ మ్యాచ్ లో ఇషాన్ కిషాన్ ఔట్ పై చెలరేగిన వివాదం క్రికెట్ ప్రేమికులను అలజడికి గురి చేస్తోంది. ముఖ్యంగా ఇన్నింగ్స్ మూడో ఓవర్ ను దీపక్ చాహర్ బౌలింగ్ చేయగా,, లెగ్ స్టంప్ కు కాస్త ఆవలగా వచ్చిన బంతిని కిషన్ వేటాడగా, అది నేరుగా కీపర్ చేతుల్లో పడింది. అయితే దీనిపై అటు వికెట్ కీపర్ ర్యాన్ రికెల్టన్ గానీ, ఇటు బౌలర్ చాహర్ కానీ అప్పీల్ చేయలేదు. అయితే కిషన్ మాత్రం క్రీజును వీడి డగౌట్ కు వెళ్లిపోయాడు. దీంతో అంపైర్ ఔట్ గా ప్రకటించాల్సి వచ్చింది. నిజానికి అక్కడే ట్విస్ట్ నెలకొని ఉంది. నిజానికి ఔట్ కాకుండానే కిషన్ మైదానం వీడి వెళ్లడంపై అంతా ఆశ్చర్యానికి లోనయ్యారు. ముఖ్యంగా సన్ టీమ్ మేనేజ్మెంట్ కు నోటమాట రాలేదు. రీప్లేలో బంతి అటు బ్యాట్ కు గానీ, ఇటు ప్యాడ్ కు గానీ తగల్లేదని తేలింది. అయితే ఎడ్జ్ కానీ బంతికి క్రీజు నుంచి ఇషాన్ ఎందుకు వెళ్లాడోనని ఎవరికీ అంతు పట్టని మిస్టరీగా తేలింది. ఇక ఈ మ్యాచ్ లో ఆరంభంలోనే ట్రావిస్ హెడ్ వికెట్ కోల్పోయిన దశలో ఉన్న సన్.. ఔట్ కాకుండానే, బాధ్యతారాహిత్యంగా పెవిలియన్ కి వెళ్లిన కిషన్ నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అతడిని వెంటనే టీమ్ నుంచి సాగనంపాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొలి మ్యాచ్ లో సెంచరీ చేయడం తప్పించి, ఆ తర్వాత ఆడిన మ్యాచ్ ల్లో కిషన్ ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో సన్ కు వరుస పరజాయాలు ఎదురవుతున్నాయి. జరిగిన సంఘటన వెనక అంపైర్ల తప్పిదం ఉన్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రూల్ బుక్ పరిశీలిస్తే, అంపైర్లు సమయానుకూలంగా ప్రవర్తించలేదని తెలుస్తోంది. పొరపాటుగా బ్యాటర్ ను ఔట్ గా ప్రకటించి అతను పెవిలియన్ కు వెళ్లిపోతే, అందులో అంపైర్ జోక్యం చేసుకుని వెనక్కి పిలిపించే అధికారం వాళ్లకి ఉంటుందని సమాచారం. గతవారం ఇదే జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో రికెల్టన్ ఔటయి పెవిలియన్ కు వెళ్లిపోతే, థర్డ్ అంపైర్ జోక్యం చేసుకుని, అతడిని వెనక్కి పిలిచిన సంఘటన ఉంది. అదే చొరవ ఇషాన్ విషయంలోనూ ప్రదర్శిస్తే బాగుండేది కదా అని ఆరెంజ్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఇరువురి విషయంలో ఒక్కలా వ్యవహరించలేదని, ఇది సబబు కాదని పేర్కొంటున్నారు. ఏదేమైనా అటు ఇషాన్, ఇటు అంపైర్ల తప్పిదంతో సన్ రైజర్స్ మూల్యం చెల్లించుకుంది. బ్యాటింగ్ పిచ్ పై చాలెంజింగ్ స్కోరును చేయడంలో విఫలమై, టోర్నీలో ఆరో ఓటమిని మూటగట్టుకుంది. దీంతో ప్లే ఆఫ్స్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. ఇప్పటి నుంచి ఆడబోయే ఆరు మ్యాచ్ ల్లో నెగ్గితేనే నాకౌట్ కు అర్హత సాధిస్తుంది. లేకపోతే, అంతే సంగతులని ఫ్యాన్స్ విమర్శిస్తున్నారు.

# చంపేస్తామంటూ గౌతమ్ గంభీర్‌కు వార్నింగ్



టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు 'ఐసిస్ కశ్మీర్' నుంచి లైఫ్ థ్రెట్ మెయిల్ వచ్చింది. నిన్న చంపేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈ పేరుతో మెయిల్ పంపించారు. దీనిపై గంభీర్ బుధవారం పోలీసులను ఆశ్రయించారు. ఢిల్లీ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తన కుటుంబానికి భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పహల్గాం టెర్రరిస్ట్ దాడిని గౌతమ్ గంభీర్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపం తెలిపి, భారతదేశం ఈ దారుణమైన చర్యకు ప్రతీకారం తీర్చుకుంటుందని అన్నారు. గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %«% లో మృతుల కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారంతా ఇంతకింత అనుభవించాల్సి ఉంటుందని భారతదేశం ప్రతీకారం తీర్చుకుంటుందని రాశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పెద్ద ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఈ దాడికి లష్కర్-ఎ-తైయబా ప్రాక్సీ విభాగం ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించింది. అయితే, పాకిస్తాన పాత్ర బహిర్గతమైన తరువాత కూడా ఈ ఉగ్రవాద దాడిలో తనకు ఎలాంటి పాత్ర లేదని చెబుతోంది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఈ దాడిలో తమకు ఎలాంటి పాత్ర లేదని అన్నారు. జమ్మూ-కశ్మీర్ పోలీసులు, భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా వేట కొనసాగిస్తున్నారు. విచారణ కోసం వందలాది మందిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సీసీఎస్ సమావేశం జరిగింది. పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఇది జరిగిన కొన్ని గంటల తరువాత, పాకిస్తాన్ ప్రధానమంత్రి షాహబాజ్ షరీఫ్ జాతీయ భద్రతా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నేడు అనగా ఏప్రిల్ 24న జరుగుతోంది. ఈ ప్రకటనను పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %«% లో పోస్టు చేశారు, ఇందులో జాతీయ భద్రత చర్చ ప్రధాన అంశం అని ఆయన తెలిపారు. ఆయన ఇల్లా రాశారు, "ప్రధానమంత్రి మొహమ్మద్ షాహబాజ్ షరీఫ్ భారత ప్రభుత్వ ప్రకటనకు ప్రతిస్పందనగా నేడు సాయంత్రం ఏప్రిల్ 24 గురువారం ఉదయం జాతీయ భద్రతా సమావేశం ఏర్పాటు చేశారు."



## పాకిస్తాన్‌తో క్రికెట్ సంబంధాలు
# పూర్తిగా తెగినట్టేనా?

పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత ఇప్పుడు పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలని భారతదేశం నిశ్చయించుకుంది. భారతదేశం ఉగ్రవాద దేశానికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంది. బుధవారం (ఏప్రిల్ 23, 2025) ప్రధానమంత్రి నివాసంలో జరిగిన సీసీఎస్ సమావేశంలో సింధు జల ఒప్పందం రద్దు, పాకిస్తానీయులకు వీసాలు ఇచ్చేందుకు నిరాకరించడం వంటి అనేక నిర్ణయాలు తీసుకుంది.ఇప్పుడు బీసీసీఐ తరఫున బిగ్ స్టేట్మెంట్ వచ్చింది. భవిష్యత్తులో భారత్, పాకిస్తాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతుందా లేదా అనే దానిపై కీలక ప్రకటన చేసింది. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. దుర్ఘటనలో నష్టపోయిన బాధితులకు అండగా నిలబడాల్సిన టైం అని అన్నారు. ఈ ఘటనతో భారత్ , పాకిస్తాన్ మధ్య క్రికెట్ సంబంధాలు ఎలా ఉంటాయనే ప్రశ్నిస్తే.... ప్రభుత్వం ఏమి చెబితే అది చేస్తామని అన్నారు. ప్రభుత్వం గతంలో నిర్ణయించినందునే ఇప్పటి వరకు పాకిస్తాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడం లేదు. ఇకపై కూడా పాకిస్తాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఉండవు. ఐసీసీ ఈవెంట్ విషయానికి వస్తే, ఐసీసీ ఇన్వాల్వ్‌మెంట్ కారణంగా ఆడుతున్నాము అని అన్నారు. రెండు జట్ల మధ్య చివరి ద్వైపాక్షిక లిమిటెడ్ ఓవర్స్ (50 ఓవర్లు) సిరీస్ 2012-13లో జరిగింది, ఆ సమయంలో భారత్ వచ్చిన పాకిస్తాన్ ఈ సిరీస్ ఆడింది. పాకిస్తాన్ జట్టు 2023 వన్డే ప్రపంచ కప్ సమయంలో ఆడటానికి వచ్చింది. పాలఘాట్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సీసీఎస్ సమావేశం జరిగిన కొన్ని గంటల తర్వాత, పాకిస్తాన్ ప్రధానమంత్రి షాహబాజ్ షరీఫ్ జాతీయ భద్రతా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం గురువారం ఏప్రిల్ 24న జరగాలి.ఈ ప్రకటన పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి మరియు విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ద్వారా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %«%లో పోస్టు చేశారు. జాతీయ భద్రత చర్చ ప్రధాన అంశం అని ధ్రువీకరించారు. ఇంకా ఏం రాశారంటే... "ప్రధానమంత్రి మొహమ్మద్ షాహబాజ్ షరీఫ్ భారత ప్రభుత్వ ప్రకటనకు ప్రతిస్పందనగా గురువారం ఉదయం ఏప్రిల్ 24న జాతీయ భద్రతా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు." అని తెలిపారు.

# జట్టులోకి సంజూ శాంసన్ ?

సంజూ శాంసన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ జట్టు ఐపీఎల్ 2025లో దారుణ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆ జట్టు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల లాగే ఆరు మ్యాచ్‌లలో పరాజయాలను చవిచూసింది. ప్లేఆఫ్ అవకాశాలు చాలావరకు తగ్గిపోయాయి. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అంతగా రాణించడం లేదు. రాజస్థాన్ కెప్టెన్ సంజూ శాంసన్ కూడా ఈ సారి అంతగా ఆకట్టుకునే ప్రదర్శన చేయకపోవడం గమనార్హం. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా సంజూ శాంసన్ మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ సందర్భంగా సంజూ శాంసన్ గాయపడ్డాడు. ఇంకా పూర్తి స్థాయిలో కోలుకోలేదు. గాయం కారణంగా సంజూ శాంసన్ చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. నేడు రాజస్థాన్ రాయల్స్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడనుంది. ఈ క్రమంలో సంజూ శాంసన్ ఆరోగ్య పరిస్థితి గురించి రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కీలక అప్డేట్ ఇచ్చాడు. సంజూ శాంసన్ ఆరోగ్యంగా లేడని.. వైద్య బృందం తనకు ఆడటానికి అనుమతి ఇవ్వలేదని ఆయన అన్నారు. సంజూ శాంసన్ ఈ సీజన్‌లో ఏడు మ్యాచ్ లు ఆడాడు. సగటున 30 కన్నా ఎక్కువ పరుగులతో 140 స్ట్రైక్ రేట్‌తో 224 పరుగులు చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో సంజూ శాంసన్ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగినట్టు రాహుల్ ద్రవిడ్ మీడియా సమావేశంలో చెప్పాడు. సంజూ శాంసన్ లక్నోతో జరిగిన మ్యాచ్ లో ఆడలేకపోయాడని.. ఆర్సీబీతో జరిగే మ్యాచ్ లో ఆడడానికి వైద్యులు అతనికి అనుమతి ఇవ్వలేదని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. సంజూ శాంసన్ ఎందుకు ఆడడం లేదో కూడా ద్రవిడ్ వివరించాడు. వైద్యుల సలహా ప్రకారం వచ్చే మ్యాచ్‌లలో ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పాడు. ఫిజియోలు కూడా సంజూ శాంసన్ తో ఉంటూ వారి ద్వారా అతడికి చికిత్స జరుగుతోం దన్నారు. వీలైనంత త్వరగా సంజూ కోలుకునేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. సంజూ ఆరోగ్యాన్ని ప్రతి రోజూ పర్యవేక్షిస్తు న్నామన్నారు. సంజూ తిరిగి జట్టులోకి ఎప్పుడు చేరతాడనేది చెప్పలేమని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. నేడు ఆర్సీబీతో రాజస్థాన్ జట్టు తలపడనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28న గుజరా త్ టైటాన్స్ జట్టుతో మ్యాచ్ ఆడనుంది. మే 1న సవాయ్ మాన్సి ంగ్ స్టేడియంలో ముంబై ఇండియన్స్ తో జరిగే మ్యాచ్ ఆడనుంది.




# డ్రెస్సింగ్ రూమ్ బ్యాటింగ్ అవార్డులు!

మాజీ ముంబై ఇండియన్స్ కెప్టెన్ రోహిత్ శర్మ ఐపీఎల్ 2025లో గొప్పగా పునఃప్రవేశం చేశాడు. రోహిత్ శర్మ తన జట్టును గెలిపించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. రోహిత్ శర్మ హైదరాబాద్‌లో 46 బంతుల్లో 70 పరుగులు చేశాడు. ముంబై ఇండియన్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను 7 వికెట్లతో ఓడించింది. ఇది ముంబై ఇండియన్స్‌కు నాలుగో విజయం. రోహిత్ శర్మ తన అద్భుతమైన ఇన్నింగ్స్ కోసం 'డ్రెస్సింగ్ రూమ్ బ్యాటింగ్ అవార్డు' అందుకున్నాడు.మ్యాచ్ ముగిసిన అనంతరం సూర్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా రోహిత్ శర్మ ఆ అవార్డును అందుకున్నాడు. అనంతరం జట్టు కోసం అద్భుతమైన ప్రసంగంతో రోహిత్ శర్మ అందరిని ప్రేరేపించాడు.రోహిత్ శర్మ మాట్లాడుతూ.. "ఒక జట్టుగా ఇలాగే కొనసాగుదాం. నిలకడగా ఆడేద్దాం. క్లిష్ట సమయాల్లోనూ నేను మాట్లాడాను. మనదైన శైలిలో క్రికెట్ ఆడుతూ వెళ్తే మంచి ఫలితాలు వస్తాయి. సన్‌రైజర్స్ తో ఆడిన దీనికి మంచి ఉదాహరణ. ఇలాగే మిగతా మ్యాచ్‌ల్లోనూ రాణించాలి."అని రోహిత్ శర్మ వ్యాఖ్యానించాడు. రోహిత్ శర్మ మాట్లాడుతున్నప్పుడు పక్కన కూర్చున్న హార్దిక్ పాండ్యా నిశ్శబ్దంగా వింటున్నాడు. జట్టు యజమాని ఆకాశ్ అంబానీ రోహిత్ ప్రసంగించిన వెంటనే చప్పట్లతో ప్రశంసించాడు. దీనికి సంబంధించి ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీ సోషల్ మీడియాలో ఒక వీడియోను పంచుకుంది. ఆ వీడియో వైరల్ గా మారింది.రోహిత్ శర్మ తిరిగి ఫామ్ లోకి రావడంతో ముంబై ఇండియన్స్ జట్టు చాలా సంతోషంగా ఉంది. మొదటి 6 మ్యాచ్ లలో రోహిత్ శర్మ 82 పరుగులు మాత్రమే చేశాడు. కానీ గత రెండు మ్యాచ్ లలో అద్భుతంగా రాణించాడు. రోహిత్ శర్మ సీఎస్కేపై అజేయంగా 76, సన్‌రైజర్స్ జట్టుపై 70 పరుగులు చేశాడు. ఈ సీజన్ లో రోహిత్ శర్మ 8 మ్యాచ్‌లలో 32.57 సగటుతో 154.05 స్ట్రైక్ రేట్ తో 228 పరుగులు చేశాడు. ముంబై ఇండియన్స్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. 9 మ్యాచ్ ల్లో 5 విజయాలను నమోదు చేసి మరో నాలుగింట్లో ఓటమి పాలైంది. మిగిలిన 5 మ్యాచ్ ల్లో కనీసం 3 మ్యాచ్ లు గెలిచినా ప్లేఆఫ్స్ చేరుకునేందుకు అవకాశాలు ఉంటాయి.

# వికెట్ తీసిన ఆనందంలో కీపర్‌ను కొట్టిన బౌలర్

పాకిస్తాన్ సూపర్ లీగ్?లో ఓ వింత సంఘటన జరిగింది. వికెట్ తీసిన ఆనందంలో బౌలర్ చేసిన పనికి వికెట్ కీపర్?కు గాయమైంది. వికెట్ తీసిన తర్వాత సంబరాలు చేసుకునే క్రమంలో బౌలర్ చేయి, అదే జట్టుకు చెందిన కీపర్? తలకు బలంగా తగిలింది. దీంతో కీపర్ మైదానంలోనే కుప్పకూలిపోయాడు. ఫిజియోలు వచ్చి ట్రీట్?మెంట్ చేసిన తర్వాత కీపర్ కోలుకున్నాడు. దీంతో మ్యాచ్ మళ్లీ ప్రారంభమైంది.టోర్నీలో భాగంగా మంగళవారం ముల్తాన్ సుల్తాన్స్- లాహోర్ ఖలాండర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముల్తాన్ 228-5 స్కోర్ సాధించింది. ఇక 229 పరుగుల భారీ ఛేదనలో లాహోర్ ధీటుగా బదులిచ్చింది. అయితే 14.6వ ఓవర్ వద్ద ముల్తాన్ బౌలర్ ఉబైద్ షా వేసిన బంతిని క్రీజులో ఉన్న బ్యాటర్ శామ్ బిల్లింగ్స్ భారీ షాట్ ఆడాడు. కానీ బ్యాట్?కు సరిగ్గా కనెక్ట్ అవ్వని బంతి అక్కడే గాల్లోకి లేచింది. దీంతో ఫీల్డర్ క్యాచ్ అందుకున్నాడు.వికెట్ తీసిన తర్వాత ఉబైద్ ఫుల్ అగ్రెసివ్ అయ్యాడు. కోపంగా సంబరాలు చేసుకున్నాడు. ఈ క్రమంలోనే దగ్గరికి వచ్చిన కీపర్?కు హై పై ఇవ్వగా మిస్ అయ్యింది. ఉబైద్ చెయ్యి, కీపర్ తలకు బలంగా తగిలింది. హెల్మెట్ లేకపోవడం వల్ల కీపర్?కు తీవ్ర గాయమైంది. అంతే అతడు అక్కడే కింద పడిపోయాడు. వెంటనే మైదానంలోకి వచ్చిన ఫిజియోలు అతడికి ట్రీట్?మెంట్ అందించారు. కాసేపటికే కీపర్ కోలుకోవడంతో మ్యాచ్ రీ స్టార్ట్ అయ్యింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కాగా, ఈ మ్యాచ్?లో ముల్తాన్ 33 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంలో ఉబైద్ కీలకంగా వ్యవహరించాడు. తన 4 ఓవర్ల స్పెల్?లో 37 పరుగులిచ్చి, 3 వికెట్లు పడగొట్టాడు. అయితే ఇటీవల పీఎస్?ఎల్ తరచూ వార్తల్లో నిలుస్తోంది. రీసెంట్?గా సెంచరీతో మ్యాచ్? గెలిపించిన తమ ప్లేయర్?కు ఆ ఫ్రాంచైజీ హెయిర్ డ్రైయర్ గిఫ్ట్?గా ఇచ్చింది. ఇది తెగ వైరల్ అయ్యింది.





# నేను పక్కా భారత్ మూలాలున్న వ్యక్తినే

**• ప్రభాస్ మూవీ హీరోయిన్ ఇమాన్వీ స్పష్టం**

కాశ్మీర్‌లోజరిగిన మారణకాండ మీద ఆగ్రహావేషాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్తాన్ నటీనటులను మన సినిమాల్లో నటింపజేయకూడదంటూ ఒక డిమాండ్ వినిపిస్తోంది. అందులో ముఖ్యంగా ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా మీద ఆ ఎఫెక్ట్ పడే అవకాశాలున్నాయి. ఎందుకంటే ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ఇమాన్వీ పాకిస్తాన్ మూలాలు ఉన్న వ్యక్తి. ఆమె తండ్రి గతంలో పాకిస్తాన్ మిలిటరీలో పనిచేశారని, ప్రస్తుతం అమెరికాలో సెటిల్ అయిన ఆమె ప్రభాస్ హీరోయిన్‌గా నటిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఇక ఈ ఘటన మీద ఆమె తాజాగా సోషల్ మీడియా వేదికగా స్పందించింది. జరిగిన దారుణం గురించి స్పందిస్తూ, కాశ్మీర్ ఘటనలో బాధితులైన వారందరికీ ఆమె సంతాపం వ్యక్తం చేసింది. ఇలాంటి వైలెన్స్ ను తాను ఖండిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. అలాగే, తన ఫ్యామిలీ గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం గురించి స్పందిస్తూ, 'మా కుటుంబం నుంచి ఎవరికీ పాకిస్తాన్ మిలిటరీతో సంబంధం లేదు. ఈ విషయం ఎలా పుట్టుకొచ్చిందో తెలియదు, కానీ ఈ విషయం సహా ఎన్నో విషయాలు నా గురించి తప్పుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నాయి. ఇంకా బాధించే విషయం ఏమిటంటే, బాధ్యత కలిగిన జర్నలిస్టులు, మీడియా అవుట్‌లెట్‌లు కూడా సోషల్ మీడియాని ఫాలో అవుతున్నారు కానీ నిజానిజాలు ఖరారు చేసుకుని స్పందించడం లేదు. నేను ఒక ప్రౌడ్ ఇండియన్-అమెరికన్. నేను హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లీష్ మాట్లాడతాను. మా తల్లిదండ్రులు యూత్‌లో ఉన్నప్పుడే అమెరికాలోని లాస్ ఏంజిల్స్, కాలిఫోర్నియాకి షిఫ్ట్ అయ్యారు. వారు అమెరికా పౌరులయ్యారు. అమెరికాలో నా యూనివర్సిటీ- ఎడ్యుకేషన్ పూర్తయిన తర్వాత నటిగా, కొరియోగ్రాఫర్‌గా, డాన్సర్‌గా మారాలని అనుకున్నాను. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో నాకు వచ్చిన అవకాశాలకు నేను చాలా కృతజ్ఞురాలిని. ఖచ్చితంగా నేను భారత మూలాలు ఉన్న వ్యక్తిని. దయచేసి ఈ విషయంలో నన్ను బ్యాడ్ చేయకండి అంటూ ఆమె చెప్పుకొచ్చింది.

# రాజాసాహబ్ విడుదలపై తొలగని సందిగ్ధత




బాహుబలి' మూవీస్‌తో పాన్ ఇండియా స్టార్‌గా ప్రభాస్ రెంజ్.. క్రేజ్ ఎలా పెరిగిపోయిందో చెప్పక్కర్లేదు. కానీ, ఆ తర్వాత వచ్చిన సినిమాలు నిరాశనే మిగిల్చాయి. ఇక 'సలార్' హిట్ తో ఖుషీలో ఉన్న ఆయన ఫ్యాన్స్.. 'కల్కి 2898 ఏడీ' సినిమా భారీ విజయం సాధించడంతో పండగ చేసుకున్నారు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో వరుస ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. 'రాజాసాబ్', దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తో 'స్పిరిట్', 'కల్కి 2898 ఏడీ పార్ట్ - 2' ఇలా వరుస పెట్టి చూసుకుంటే అరడజను పైనే సినిమాలు లైన్ లో పెట్టాడు ప్రభాస్. అయితే ఇందులో విడుదలకు సిద్ధంగా ఉన్న మూవీ అంటే 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్నా ఈ మూవీని పూర్తి హార్రర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్. దీంతో ఇప్పటికే ప్రేక్షకులో ఈ మూవీ పై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ప్రభాస్ సరసన మాలవిక మోహన, నిధి అగర్వాల్ నటిస్తున్నారు. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుంది. కానీ ఇప్పటి వరకు రిలీజ్ డేట్ మాత్రం ప్రకటించలేదు. గతంలో ఏప్రిల్ 10న ఈ సినిమాను రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. కానీ, ఈ సినిమా పనుల్లో ఆలస్యం అవుతుండటంతో ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. అయితే, తాజాగా ఈ సినిమా రిలీజ్‌పై దర్శకుడు మారుతి ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. ఓ ఆటోరిక్షాపై రాజాసాబ్‌లోని ప్రభాస్ ఫోటో ఉండటాన్ని ఆయన తన సోషల్ మీడి యాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటోకు ఆయన 'అలర్ట్.. వేడి గాలులు మే లో మరింత పెరగనున్నాయి' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. దీంతో త్వరలోనే 'రాజా సాబ్' నుంచి ఓ సాలిడ్ అప్డేట్ అయి తే రానుందని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# అబీర్ గులాల్ భారత్‌లో నిషేధం

పాకిస్థాన్ నట-డు ఫవాద్ ఖాన్ హీరోగా నటించిన సినిమా 'అబీర్ గులాల్' ను భారత్ నిషేధించింది. వాణీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ మూవీ పాకిస్థాన్ నటుడి సినిమా కావడంతో.. ఈ మూవీ ప్రకటన వెలువడిన క్షణం నుంచే బాయ్‌కాట్ చేయాలంటూ నెట్టింట వ్యతిరేకత మొదలైంది. పహల్గాం ఉగ్రదాడి పరిణామాల నేపథ్యంలో ఈ సినిమాని బ్యాన్ చేస్తున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించినట్టు- జాతీయ మీడియా పేర్కొంది. మే 9న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు చిత్ర బృందం ప్రకటించిన సంగతి తెలిసిందే.మరోవైపు, యూట్యూబ్లో ఈ సినిమా పాటలను తొలగించారు. ఈ విషయంపై మేకర్స్ స్పందించలేదు. ఉగ్రదాడిపై స్పందించ కుండా.. అదే రోజు సోషల్ మీడియా వేదికగా సినిమాని ప్రమోట్ చేశారంటూ వాణీ కపూర్‌పై విమర్శలు వెల్లువెత్తా యి. పాకిస్థాన్ నటులను ప్రోత్సహిస్తున్నారంటూ బాలీవుడ్ పైనా కొందరు ట్రోల్స్ చేస్తున్నారు. రొమాంటిక్ కామెడీ నేపథ్యంతో ఆర్తి ఎస్. బగ్దీ 'అబీర్ గులాల్'ను తెరకెక్కించారు.

# శ్రీదేవిని బాగా ఆరాధించాను




**• నటుడు నాని మనసులో మాట**

తన సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాని ఎప్పుడూ ముందుంటారు. ఆయన నటించిన తాజా సినిమా 'హిట్ 3'. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా గడపుతున్నారు నాని. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో మాట్లా డుతూ.. తనకు ఇష్టమైన హీరోయిన్ గురించి చెప్పారు. శ్రీదేవి అంటే ఎంతో ఇష్టం. ఆమెను ఆరాధించాను. 'క్షణ క్షణం' సినిమా ఎన్నిసార్లు చూశానో లెక్కలేదు. లక్షల సార్లు చూడగలిగిన చిత్రమది. ఆమె అంత అందంగా ఎలా ఉన్నారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. ఆ సినిమాకే శ్రీదేవి అందాన్ని తెచ్చారని తెలిపారు. 'హిట్ 3', అజయ్ దేవ్‌గణ్ 'రైడ్ 2' ఒకే రోజు విడుదలవుతున్నాయి కదా.. పోటీ తప్పదా అనే ప్రశ్నకు ఆసక్తికర సమాధానమిచ్చారు. రైడ్ 2'కు ప్రాధాన్యమివ్వండి. అజయ్ సర్‌తో నాకు పోటీ- లేదు. మీకు వీలుంటే 'హిట్ 3'ను థియేటర్‌లో చూడండి' అని చెప్పారు. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా సిద్ధమవుతోంది. ఇందులో నాని సరసన శ్రీనిధి శెట్టి నటించారు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు నాని. తాజాగా ఆయన ఓ అభిమానిని ప్రోత్సహించిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. 'హిట్ 3' ప్రమోషన్‌లో భాగంగా ఆయన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన ఓ అభిమాని తన వద్ద మంచి కథ ఉందని చెప్పారు. దీంతో నాని అతడిని స్టేజ్ పైకి పిలిచి మాట్లాడారు. కథకు సంబంధించిన స్క్రిప్ట్ పేపర్‌ను తీసుకున్నారు. తప్పకుండా దాన్ని చదివి రిప్లై ఇస్తానని చెప్పారు. 'మిమ్మల్ని చూస్తుంటే సినిమాపై మీకున్న అభిమానం కనిపిస్తుంది. ఇలానే ఉండండి. ఏదో ఒకరోజు గొప్ప దర్శకుడు అవుతారు' అని ప్రోత్సహించారు. అతడిని ప్రేమగా హత్తుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# విమర్శకులూ.. నా కుటుంబ సభ్యులే: ఎఆర్ రెహ్మాన్

ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ గతేడాది తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 29 ఏళ్ల వైవాహిక జీవితానికి ఇద్దరూ పరస్పర అంగీకారం తో ముగింపు పలికామని చెప్పుకొచ్చారు. అయితే తాను విడాకుల ప్రకటించిన అనంతరం తనపై సోషల్ మీడియాలో చాలా విమర్శలు వచ్చాయని రెహమాన్ చెప్పుకోచ్చాడు. కానీ ఈ విమర్శలు తన కుటుంబసభ్యులే చేశారని అనుకుంటానని తెలిపాడు. సెలబ్రిటీల జీవితాల గురించి అందరూ తెలుసు కోవాలనుకుంటారు. వారి జీవితంలో ఏం జరుగుతుందో గమనిస్తారు, విమర్శిస్తారు. విమర్శల నుంచి ఎవరూ తప్పించుకోలేరు. నేనూ అంతే. నా గురించి తప్పుగా మాట్లాడేవారిని కూడా నా కుటుంబ సభ్యుల్లాగే భావిస్తాను. నేను ఒకరి కుటుంబం గురించి తప్పుగా మాట్లాడితే.. రేపు నా కుటుంబం గురించి ఎవరో తప్పుగా మాట్లాడుతారు. మన ఇండియన్ కల్చర్ ప్రకారం.. ఎవరూ అనవసరమైన విషయాలు మాట్లాడకూడదు, ఎందు కంటే ప్రతి ఒక్కరికీ సోదరి, భార్య, తల్లి ఉంటారు. ఎవరైనా బాధాకరమైన మాటలు అన్నప్పుడు, నేను, 'దేవుడా, వారిని క్షమించి, సన్మార్గంలో నడిపించు' అని రెహమాన్ చెప్పుకోచ్చాడు.

# టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న ధనశ్రీ వర్మ

భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ మాజీ భార్య, ప్రముఖ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ త్వరలో టాలీవుడ్‌లో అడుగుపెట్టబోతుంది. ధనశ్రీ వర్మ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఆకాశం దాటి వస్తావా.ఈ సినిమాకు శశికుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. నిర్మాత శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మిస్తున్నారు. కొరియోగ్రాఫర్ యష్ ఈ చిత్రం లో కథానాయకుడిగా నటించబోతుండగా.. మలయాళ నటి కార్తీక మురళీధరన్ కీలక పాత్రలో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. ఈ సినిమాతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది ధనశ్రీ వర్మ. యుజ్వేంద్ర చాహల్‌తో విడాకుల అనంతరం కెరీర్ పై ఫోకస్ పెట్టిన ఈ అమ్మడు ప్రస్తుతం వరుస సినిమాలకు సైన్ చేస్తుంది ఇందులో భాగంగానే ఆకా శం దాటి వస్తావా సినిమాకు ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. ఇందులో ధనశ్రీ డ్యాన్సర్‌గా కనిపించబోతుంది.



# అందుకే.. ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డ: సైఫ్ అలీఖాన్

తనపై జరిగిన దాడిపై బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సైఫ్ మాట్లాడు తూ.. తాను ఎక్కువగా సెక్యూరిటీని నమ్మనని అన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. బహుశా తాను మరికొన్ని మంచి సినిమాలు చేయాలని.. కుటుంబం, స్నేహితులతో మరికొంత మంచి సమయాన్ని గడపాలని రాసుందని.. అందుకే తాను సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడినట్లు తెలిపారు కాగా, జనవరి 16, 2025న బాంద్రాలోని తన నివాసంలోకి దొంగతనానికి వచ్చిన ఓ దుండగుడు సైఫ్ అలీ ఖాన్ పై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సైఫ్ అలీ ఖాన్‌ను కుటుంబ సభ్యులు ముంబైలోని లీలావతి ఆసుపత్రికి తరలించారు. రెండు శస్త్రచికిత్సలు చేసిన తర్వాత సైఫ్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన సంగతి తెలిసిందే.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656